# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 30, ఆగస్టు 2023 | 16 పేజీలు


## ప్రభుత్వం క్రీడలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తుంది



2వ పేజీలో...



# వన్యప్రాణులపై కరువైన నిఘా

2 లో..

- వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణులు
- వేట మాంసానికి డిమాండ్ ఎక్కువ
- దొంగచాటుగా వేట మాంసాన్ని పట్టణ ప్రాంతాలకు తరలింపు
- పట్టించుకోని అటవి శాఖ అధికారులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వన్యప్రణులను రక్షించాలని, వాటి జాతిని పెంచాలని అటవి ప్రాంతం లోపలనే పండ్ల తోటలను, చెట్లను పెంచాలని, నీటి గుంతలు ఏర్పాటు చేయాలని వాటి రక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పదే పదే చెప్పుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం ప్రభుత్వ సూచనలను ఏమాత్రం ఆచరించడం లేదు. దీంతో వన్య ప్రాణుల, మాంసానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో వేటగాళ్లు అదే పనిగా జంతువులను వేటాడుతూ మాంసాన్ని దొంగచాటుగా విక్రయిస్తున్న సంబంధిత అటవి శాఖఅధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడంతో వేటగాళ్లు జంతువులపై వేట అదుపు లేకుండా పోయింది.



# అభ్యర్థి మార్పు జరగదు



2 లో..

- నేను ప్రజల బిడ్డను
- ఎనిమిదోసారీ గెలుపు నాదే
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పాలకులు సేవకులు అన్న విషయాన్ని విస్మరించి.. యాజమాన్యుల్ల నిరంకుశ పాలన కొనసాగిస్తూ, ప్రజలకు ఇస్తున్న హామీలను విస్మరించి, సిద్ధాంతాలు లేని తెలంగాణ రాష్ట్ర సిఎం కేసిఆర్ ధనార్జనే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నాడని, ఇక ఆ పాలనకు అంతిమ గడియలు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర ఎన్నికల కన్వీనర్, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గాన్ని వీడి మరో చోట నుండి ఎన్నికల్లో పోటిచేస్తారని నియోజకవర్గంలో కొద్ది రోజులుగా జరుగుతున్న పుకార్లను ప్రభాతవార్త ప్రశ్నించగా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని ఆయన అన్నారు.

## ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

2వ పేజీలో...



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఓటు ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

## గనులలో రక్షణ మెరుగు పరచడం కోసం సమీక్ష



2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** స్థానిక ఇల్లందు క్లబ్‌లో గనులలో భద్రతను మెరుగు పరచడం కోసం రామగుండం రీజియన్ జిఎంలు, ఏరియా రక్షణాధికారులు, గనుల, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏరియా ఇంజనీర్స్, మెనేజర్స్‌తో ఈ మధ్య తరుచుగా జరుగుతున్న ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ముఖ్య విషయాలపై, భద్రత విషయాలపై అత్యవసర దృశ్య మాధ్యమ సమీక్ష సమావేశాన్ని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.

# వన్యప్రాణులపై కరువైన నిఘా

**మొదటి పేజి తురువాయి..**

జగిత్యాల జిల్లాలో సారంగాపూర్, తుంగూర్, నర్సింహాలపల్లే, ధర్మపురి, నేరెళ్ల, చిన్నాపూర్, దోనూర్, దొంతాపూర్, బుగ్గారం, భీర్‌పూర్, రాయికల్, వెల్కటూర్, కొడిమ్యాల, మేడిపల్లి, మల్లాపూర్, కథలాపూర్, మెట్‌పల్లి రూరల్ ఈ మండలాలలో ఎక్కువ అటవి ప్రాంతం ఉంటుంది. దీంతో ఈ మండాలల్లో అటవి జంతువులు, వన్య ప్రాణులు ఎక్కువ సంఖ్యలో సంచరిస్తు ఉంటాయి. కాగా దీన్నే అదునుగా తీసుకున్న అయా ప్రాంతాల వేటగాళ్లు, వీరే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వేటగాళ్లు వేటకు వస్తుంటారు. వాళ్లకు రక్షణగా, జంతువులను వేటాడడానికి కుక్కలను వారి వేంట తీసుకోని అటవి ప్రాంతానికి వెల్లి అటవి జంతువులను వేటాడుతూ ఉంటారు. వీరిలో కొందరు వేటగాళ్లు కరెంటు షాకు పెడుతారు. కొందరు ఉచ్చులతో, కట్టె బరిసలు, వలలు వేసి, శిలలతో అడవి పందులను, జింకలను, ఎదులను, కుందేల్లను, మనుబోతులను, ఐనలను, అడవి గంద్రు పిల్లులను, దుప్పులను, నెమళ్లను, అడవి పావురాలను, తదితర జంతువులను, వన్య ప్రాణులను వేటాడి చంపుతుంటారు. ఈ వేటగాళ్లలో కొందరు అటవి శాఖ అధికారుల కన్నులు కప్పి దొంగచాటుగా జంతువులను వేటాడుతుండగా, కొందరు వేటగాళ్లు అటవి శాఖ అధికారులను మచ్చిక చేసుకోని జంతువులను వేటాడి అ మాంసాన్ని బీట్ అధికారులకు ఇస్తున్నారని పలువురు అరోపిస్తున్నారు. ఈ వేటగాళ్లు వేటాడిన అటవి మాంసాన్ని అయా గ్రామాల చివర దొంగ చాటుగా విక్రయిస్తుంటారు. కొందరు దొంగచాటుగా పట్టణ ప్రాంతాలకు తరలించి అధిక దరలకువిక్రయిస్తుంటారు. ఈ అటవి మాంసం పట్టణ ప్రాంతాలలో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఒక్కొక్క కిలో వేట మాంసం రూ 6 వందల నుండి 1 వెయ్యి వరకు డిమాండ్ ఉంటుంది. ఏదు మాంసం, ఏదు పొట్టకు ఎక్కువ డిమాండ్ఉంటుంది. ఏదు పొట్ట అరోగ్యనికి చాల మంచిదని రెండు వేల రూపాయల వరకు డిమాండ్ ఉన్నది. ఈ వేటగాళ్లు మందుగానే పరిచయం ఉన్న వారికి వేటకు వెళ్లు చున్నామని తెలిపి వెళ్లుతారు. జంతువును వేటాడి చంపి అ మాంసాన్ని వేంటనే సంభందిత వ్యక్తులకు దొంగచాటుగా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి మాంసాన్ని చేరవేసి చేతులు దులుపుకుంటారు. అడవిలో నీటి కొరత ఎక్కువ గా ఉండడంతో పరిసర ప్రాంతాలనుండి అటవి వన్య ప్రాణులు సమీపంగా వ్యవసాయ, పంటపోలాలకు, మొక్కజోన్న తదితర పంటలు వెయగా అహారానికై గుట్టల పై నుండి కిందకి వస్తాయి. ఇదే అదునుగా చూసి వేటగాళ్లు వన్య ప్రాణులను వేటాడి చంపుతారు. అంతే కాకుండా గుంపుగా వచ్చిన అడవి పందులు ఒక్కదాటి రాగా వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్‌తో మూర్చ వచ్చి కింద పడి పోతాయి. అనంతరం వేటగాళ్లు ప్రాణం ఉండగానే వాటిని వదించి ప్రాణాలతోనే వేటాడి చంపామని మాంసాన్ని పలువురికి విక్రయిస్తుఉంటారు. సంబందిత అటవి శాఖ అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతోనే వేటగాళ్ల వన్య ప్రాణుల వేటాడడంలో అడిందే ఆటా పాడిందే పాటగా ఉన్నదని అయా ప్రాంతాల ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా జింక మాంసం, జింక కోమ్ములకు, చర్మానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో వేటగాళ్ల వాటిని ఎక్కువ రేటుకు విక్రయిస్తుంటారు. వన్యప్రాణులు సంచరించే అటవి ప్రాంతాలలో వాటి దహర్తిని తీర్చడానికి అటవి శాఖ అద్వర్యంలో నీటి గుంటలు, నీటి తొట్టిలు, ఏర్పాటు చేయాలని, పారెస్ట్ అధికారుల నిఘ ఎక్కువ పెంచాలని పలువురు కోరుతున్నారు. అంతే కాకుండా అటవి ప్రాంతాలలో వన్య ప్రాణుల జాతులు తగ్గిపోతున్నందున వాటిని కాపాడడానికి వేటను అరికట్టాలి. ఇప్పటికైన సంభందిత అధికారులు పత్యేక దృష్టి పెట్ట తక్షణ చర్యలు చేపట్టి వన్య ప్రాణులను అడవి నుండి ఎక్కువ శాతం భయటకు రాకుండా పత్యేక చర్యలు తీసుకోవాలని వేటగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వన్య ప్రాణులపై వేటను అరికట్టడానికి చర్యలు తీసుకోవాని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మొదటి పేజి తురువాయి..**

మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఛలో మైదాన్ క్రీడా అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం టగ్ ఆఫ్ వార్ పోటీలో విజేతలుగా నిలిచిన బృందాలకు కలెక్టర్ బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా అధికారి ఎ.సురేష్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అభ్యర్థి మార్పు జరగదు

**మొదటి పేజి తురువాయి..**

నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను.. వారి నీడను సైతం వీడనని, రేపు జరిగే ఎన్నికలలో ఏనిమిదోవ సారి నాకు రాజకీయ బిక్షపెట్టిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నేను పోటి చేస్తున్నానని, నియోజకవర్గం మార్పు అనేది కలలో కూడా జరగదని ఈటల రాజేందర్ సూటిగా మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌పై గజ్వేల్ నుండి పోటీ చేసి, సిఎం కేసిఆర్‌ను ఒడిస్తానని ఈటల రాజేందర్ అన్న విషయాన్ని ప్రభాతవార్త ప్రశ్నించగా, అందుకు స్పందించిన ఈటల రాజేందర్ రాజకీయ కోణంలో ప్రభుత్వ ఒంటెద్దు దూకుడు, పోకడలకు కళ్లెం వేయడానికి ఆనాడు కేసిఆర్‌కు సవాల్ విసిరిన మాట వాస్తవం. దానికి భయపడిన ముఖ్యమంత్రి కేసిఆర్ కామారెడ్డికి తన స్థానం మార్చుకుని, తన ఒటమిని తానే అంగీకరించాడని ఈటల రాజేందర్ ఎద్దేవ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన ఒకే కుటుంబం చేతిలో అధికారం కేంద్రీకృతమైపోయిందని, ప్రజల బాగోగులు, అభివృద్ధి గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు గుర్తుకు రావని, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి కేసిఆర్‌కు ప్రజా సంక్షేమ కొత్త, కొత్త పథకాలు గుర్తుకువస్తాయని ఈటల రాజేందర్ అన్నారు. గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలనలోని టక్కు టమార.. గొకర్న.. గజకర్న. విద్యలను నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు పసిగట్టారని, ఇక ఆయన పాలనకు మంగళం పాడే రోజులు దగ్గర పడా్డయని ఈటల జోస్యం చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 2021ఉప ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పైలేట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళితబంధు పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలో తనను ఒడించడానికి చేపట్టి, ఈరోజు వరకు ఆ పథకాని పూర్తి శాతం అమలు చేయలేదని, నా దళిత సొదరులు ఇంకా ప్రభుత్వ కార్యలయాల చుట్టూ, నాయకుల చుట్టూ, దళారుల చుట్టూ కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఒక పైలేట్ ప్రాజెక్టును ప్రభుత్వం చిత్తశుద్ధితో సంపూర్ణం చేయాలే తప్ప, దళితబిడ్డలను సైతం బిఆర్‌ఎస్ నేతలు లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఈటల రాజేందర్ దుయ్యబట్టారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి నాడు, జమ్మికుంట, హుజురాబాద్‌లలో అంబేద్కర్ మనమడు ప్రకాష్ అంబేద్కర్ చేతుల మీదుగా దళితబంధు రెండు పథకాలను 20మందికి కేటాయించి, ప్రారంభించిన పథకంలో బిఆర్‌ఎస్ నేతలు ఎంత దండుకున్నారో.. లబ్దిదారులను ఎంత మోసం చేసారో.. ఆత్మ పరీశలన చేసుకోవాలని ఈటల గుర్తుచేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార బిఆర్‌ఎస్ పార్టీ నేతలు పుగకార్తిలో వస్తారని.. మగకార్తిలో మాయమైపోతారని ఈటల రాజేందర్ అన్నారు. నేను అలాంటి వాడిని కాను, నాకు రాజకీయ భిక్షపెట్టిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఇండ్ల ముందు ఉన్న వాకిళ్లలో, వారి గడపలో, వారి కాళ్లలో మెదిలే బిడ్డగా 20ఏళ్లుగా ఉన్నానన్నారు. కొంత కాలంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర అధిష్టానం తనకు అప్పగించిన పార్టీ బలోపేతం కోసం ఇచ్చిన పనులను చిత్తశుద్ధితో రాష్ట్ర నలుమూలాలు తిరగుతూ పనిచేయడం వలన నియోజకవర్గంలో ప్రజలకు కొంత అందుబాటులో ఉండకపోవడం ఈ మధ్యకాలంలో జరుగుతున్నదని ఆయన విచారణ వ్యక్తం చేసారు. ఆయిన ఐదు మండలాల పరిధిలో వారి ఆపదలను, వారి కష్టాలను వారి సంపదలలో కుటుంబ సభ్యునిగా మంచి, చెడు పాలు పంచుకుంటున్నానని ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ అనే వ్యక్తిని ఓడించడానికి ఇప్పటి నుండే ప్రగతిభవన్ నుండి అస్తచస్త్రాలు ఉపయోగిస్తున్నారని, అవి నా నియోజకవర్గ ప్రజల నీడను కూడా తాకలేవన్నారు. అవినీతి ఊబిలో కూరుకుపోయిన కేసిఆర్ ప్రభుత్వం రేపు ఏ మొఖం పెట్టుకుని రాష్ట్రంలో ఓట్లు అడుగుతారని ఈటల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు...? రేపు రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సబ్బండ వర్గాల కోసం దేశ వ్యాప్తంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో రేపు డబుల్ ఇంజన్ సర్కార్ అధికారం చేపట్టాక అమలు చేయబోతున్నదని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనపై విసుగు చెందారని, మార్పు కోరుకుంటున్నారని ఆ మార్పులో ఉదయించబోయేదే.. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అన్నారు. హుజురాబాద్‌లో ఒక్కొక్క ఎన్నికకు, ఒక్కొక్క సారి, ఒక్కొక్క అభ్యర్థిని మారుస్తూ ఎంత మందిని పెట్టుకున్న, చివరికి కేసిఆర్ వచ్చి హుజురాబాద్ నుండి పోటీ చేసిన హుజురాబాద్ గడ్డ... నా అడ్డ అని, ఎంత మాత్రం తగ్గేదేలేదని ఏనిమిదోవసారి నా గెలుపును నా రాజకీయ భిక్ష పెట్టిన నా ప్రజలు వారి గుండెల్లో భద్రపర్చుకున్నారని, నాకు పోటీ ఎవరులేరని, నాకు నేనే పోటీ అని, నేను ఈశ్వరుని ఆలయంలో నందిలాంటి వాడినని.. గజ్జెలు చప్పుడు అయితాయి గానీ, ఎద్దు ఎగరదని ఈటల రాజేందర్ ఘాటుగా మాట్లాడారు.

## ప్రభుత్వం క్రీడలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తుంది

**- చదువుతోపాటు క్రీడల్లోను రాణించేలా పిల్లలను ప్రోత్సహించాలి**

**-జిల్లా కలెక్లర్ డాక్టర్ బి.గోపి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రీడలకు మంచి సౌకర్యాలు ఉన్నాయని, పిల్లలకు చిన్నతనం నుండే వారి తల్లిదండ్రులు చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో భారత హాకీ దిగ్గజం మేజర్ ద్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఛలో మైదాన్ పేరిట నిర్వహించిన క్రీడా అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతం ప్రపంచ స్థాయిలో హాకీ క్రీడల్లో మంచిస్థానంలో ఉందని, ఒక్క తెలుగు ప్రాంతాల నుండి ప్రపంచ స్థాయి క్రీడల్లో పాల్గొని పథకాలు సాధించిన సానియా మిర్జా, పి.వి.సింధు, నిఖత్ జరీన్, సైనా నెహ్వాల్, జావీలిన్ ప్రపంచ ఛాంపియన్ నీరజ్ చోప్రా వంటి ఎంతో క్రీడాకారులు ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మెరుగైన వసతులతోపాటు సౌకార్యలు కల్పిస్తుందని, దీంతో క్రీడాకారులు గొప్పగా రాణిస్తున్నారన్నారు. కరీంనగర్ జిల్లాలో అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కొరకు మానేరు డ్యాం వద్ద ప్రాంతీయ క్రీడా పాఠశాలతోపాటు, అంబేద్కర్ స్టేడియంలు అందుబాటులో ఉన్నాయని, వీటితోపాటు అనేక సదుపాయాలను కూడా కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను కష్టపడి చదువుకోమనడంతో పాటు చిన్నతనం నుండే క్రీడల వైపు కూడా ప్రోత్సహించి నైపుణ్యత కలిగిన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కష్టపడి చేసే కృషి సులువుగా విజయాన్ని సోంతం చేస్తుందని, భవిష్యత్తులో క్రీడల్లో ఉన్నత స్థానాలను అదిరోంచడానికి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని వెటరన్ క్రీడాకారులు సైక్లిస్టులు మార్కెటింగ్ అధికారి పద్మావతి, డాక్టర్ ఉషా ఖండాల, డాక్టర్ అజయ్ ఖండాల, స్విమ్మర్, సైక్లిస్ట్ చల్మడ వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ శేఖర్‌లను వెటరన్ మారథాన్ క్రీడాకారులు పూసాల మహేష్, యోగా కోచ్ కృష్ణయ్య, జిమ్మాస్టిక్ కోచ్ గణేష్, స్విమ్మింగ్ కోచ్ కె.చంద్రశేఖర్‌లను షాలువా, మెమోంతో లతో సత్కరించి 100 మీటర్ల అథ్లెటిక్, 50 మీటర్ల స్విమ్మింగ్, బ్యాడ్ మింటన్‌లలో గెలుపొందిన బాల బాలికలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, సిపి ఎల్.సుబ్బరాయుడు, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డివైఎస్ఓ రాజవీరు, కార్పొరేటర్ కోలా తిరుపతి, యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా ఒలింపిక్ సంఘం జనార్దన్‌రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గనులలో రక్షణ మెరుగు పరచడం కోసం సమీక్ష

**మొదటి పేజి తురువాయి..**

ఈ సమీక్షలో ముందు గని ప్రమాదాల్లో ప్రాణాలు కొల్పోయిన ఉద్యోగుల జ్ఞాపకార్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గనులలో భద్రత మెరుగు పరిచేందుకు పలువురు వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్‌వికె శ్రీనివాస్, డి.సత్యనారాయణ రావు, వివిధ విభాగాల కార్పొరేట్ జిఎంలు సుభానీ, ఎస్.సాంబయ్య, రామగుండం రీజియన్ జిఎంలు చంద్రశేఖర్, ఎల్‌వి.సూర్యనారాయణ, వెంకటేశ్వర్ రావు, భూపాలపల్లి జిఎం బల్లారి శ్రీనివాస్ తదితరులున్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-సోషల్ మీడియాలో చాటింగ్ చేయొద్దు..**
**-ఏసీపీ తుల శ్రీనివాస్ రావు**

రామగిరి-ప్రభాతవార్త



రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ ఆదేశాల మేరకు మహిళల రక్షణ మరియు భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది మా బాధ్యత అని భరోసా కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల భద్రత పోలీసుల బాధ్యత అనే అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లా డుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయి త్యాలు, వేదింపులు, ఉమేన్ సేఫ్టీ, షీటీమ్స్, హాక్ ఐ యాప్, అభయ యాప్ ల యొక్క ఉపయోగం గురించి తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ టీం లు పనిచేస్తున్నా యన్నారు. మహిళలు, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవ న్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు, జీవితం నాశనం చేసుకోవద్దని, విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకోని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని, చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యా ర్థులకు ఏసీపీ సూచించారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట మరియు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ళ ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువు లకు, చుట్టు ప్రక్కల వారికి, మీ గ్రామాల్లో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీలపై అవగాహన ఉండాలని, తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబందిత పత్రాలన్ని ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ జి. సతీష్, రామగిరి ఎస్సై లు కటికే రవి ప్రసాద్, పి. దివ్య పోలీస్ సిబ్బంది మరియు క్రిష్ణవేణి, హిల్‌ఫోర్ట్, కాకాతీయ, కస్తూర్భా, ప్రగతి, జేఎన్‌టీయుహెచ్ విద్యార్థినిలు, ఉపాద్యాయునిలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**పోలీస్ అధికారులకి రాఖీ కట్టిన విద్యార్థినిలు..**

మహిళల భద్రత పోలీసుల బాధ్యత



అవగాహన కార్యక్రమం లో బాగంగా రాఖీ పండగ సందర్భాన్ని పురస్కరించుకోని ఏసీపీ తుల. శ్రీనివాస్ రావు, మంథని సీఐ జి. సతీష్, రామగిరి ఎస్సై లు కటికే. రవి ప్రసాద్, పి. దివ్య లకు విద్యార్థినిలు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మీ రక్షణే మా బాద్యత అని భరోసా కల్పించారు.

## బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో ధర్నా

ధర్మపురి, ప్రభాతవార్త :



రాష్ట్రంలోని అర్హులైన దళిత కుటుంబాలకు దళిత బంధు పథకంతో పాటు 3 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్‌చేస్తూ, బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్య మంత్రి కెసిఆర్ దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని పేర్కొన్నారు. అలాగే అర్హులైన దళితులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వీరికి స్థానిక బిజెపి నాయకులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల మల్లేషం, పిల్లి శ్రీనివాస్, మర్రిపెల్లి సత్యం, ఆకుబత్తిని తిరుపతి, కడారి గంగాధర్, చక్రపాణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ టీం పరిశీలన

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మం డలం సుల్తాన్‌పూర్ గ్రామం లో మంగళ వారం కేంద్ర ప్రభు త్వ స్వచ్ఛ సర్వేక్షన్ టీం గ్రామాన్ని పరిశీలిం చారు. క్షేత్రస్థాయిలో తడి, పొడి చెత్త వేసే విధానం ఇంకుడు గుంతల వాడకం మరుగుదొడ్ల నిర్వహణ వ్యక్తిగత పరిశుభ్రత లపై టీం సభ్యులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారం అందిస్తున్న తీరు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్, ఎంపిడివో శ్రీనివాసమూర్తి , అనిల్‌రెడ్డి, సర్పంచ్ కె. వెంకటేశ్వ రరావు, టీం కో ఆర్డినేటర్ కిషోర్, ఏపివో సదానందం, ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఆరోగ్య సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ఆశాలు పాల్గొన్నారు.

## బాధితునికి ఎల్‌ఓఇ ఇప్పించి ఆదుకున్న ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన అనుముల రాజుకు నరాలకు సంబంధించిన వ్యాధి సోకి నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక భారం అధికం కావడంతో కుటుంబసభ్యులు పెద్ద పల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఆశ్రయించి పరిస్థితిని వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సిఎం రిలీఫ్ నుండి రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసి ఇప్పించారు. బాదితున్ని ఆదుకున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి అందుకు సహకరించిన జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.


## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:



రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్, ఆదేశాల మేరకు మహిళల రక్షణ, భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది మా బాధ్యత అని భరోసా కల్పిస్తూ పోత్కపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓదెలలో జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్, మహిళ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ.... విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీ టీం, హక్ ఐ యాప్, అభయ యాప్ ల యొక్క ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. మహిళల రక్షణ కోసం షీ టీం లు పనిచేస్తున్నాయని, సమాజంలో నిత్యం జరుగుతున్న మహిళలపై, సైబర్ క్రైం నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ లకు దూరంగా, విద్యకు దగ్గరగా ఉండి తమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పొద్దని యూపిఐ పేమేంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంఎస్ చైర్మన్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బండి ప్రభాకర్, ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు, విద్యార్థులు ఎస్ఐ శ్రీధర్ కు, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు.

# నేరాలు-దారుణాలు



## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని మ్యాకవెంకయ్య పల్లి గ్రామంలో నల్ల రాజిరెడ్డి(65) అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. పెగడపల్లి ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మ్యాకవెంకయ్యపల్లి గ్రామానికి చెందిన నల్ల రాజిరెడ్డి అనే రైతు తన పొలంలో ఉన్న వ్యవసాయ విద్యుత్ మోటర్ అన్ చేసి ప్రక్కన ఉన్న గడ్డిని కోస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందా డన్నారు. మృతుని భార్య ప్రేమలత పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

**-డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని సమ్మె ఉద్యోగుల జన్మహక్కు అని సమ్మె చేస్తున్న కాంట్రాక్టు ఎఎన్ ఎంలను విధులకు రావాలని అధికారులు భయ పెట్టడం



సమంజసం కాదని, వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ భరోసా ఇచ్చారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట జిల్లాలోని సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియుసి అనుబంధ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయకత్వంలో జరుగుతున్న సమ్మె మంగళవారం 14వ రోజుకు చేరుకోగా ఎఎన్ఎంల దీక్షా శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డిలు పెల్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్, విజయలక్ష్మిలు మాట్లాడుతూ గ్రామాల్లో అంటురోగాలు, ఇతర వ్యాధులు ప్రబలితే డాక్టర్లు కాదని ప్రజలతో మమేకమై ఎఎన్ఎంలు వైద్య సేవలు అందిస్తుంటారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను వదిలి సేవలందిస్తే ఇతర డిపార్ట్మెంట్‌లో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేసి వీరిని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడం, మద్యం, డబ్బులు పంచి ఏవిధంగా అధికారంలోకి రావాలనే తాపత్రాయం తప్పా నిత్యం ప్రజల్లో ఉంటున్న ఉద్యోగుల ఇబ్బందులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. గత 15 రోజులుగా మమ్మల్ని రెగ్యులర్ చేయాలనే ఒక్క డిమాండ్‌తో మహిళ సోదరీమణులు రొడ్డెక్కి నిరసనలు చేస్తుంటే జిల్లాకు చెందిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదంటే వారికి ఉద్యోగుల పట్ల ఎంత నిర్లక్ష్యమో దీన్ని బట్టి తెలుస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మేము మీ సమస్యను పరిష్కరిస్తామని అదికారుల బెదిరింపులకు ఎవరు భయపడకండని జీవన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. అందరూ ఐక్యంగా ఉంటే ప్రభుత్వం దిగివస్తుందన్నారు. మధురిమ మాట్లాడుతూ మేము రొడ్డెక్కే పరిస్థితికి ముఖ్యమంత్రి కెసిఆర్ కారణమన్నారు. ఆరోగ్యశాఖలో కీలకంగా పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి రాష్ట్రంలోని సుమారు 6 వేల మందికి న్యాయం చేయాలని మధురిమ సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. మాకు న్యాయం జరిగే వరకు శాంతియుత పోరాటం చేస్తూనే ఉంటామని, రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని మధురిమ హెచ్చరించారు. కార్యక్రమంలో నీరజ, పద్మ, ఎలిజబేత్, ఊర్మిల, శిరీష, మేరీ, శారద, శిరీష, జయప్రద, ప్రశాంతి, రాజమణి, జవ్వన, స్వరూప, చిలుకమ్మ, సుజాత, గణిత, సరోజ, పుష్ప, సౌజన్య, రమాదేవి, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, రాధ, శైలజ, సునీత, అహల్య, లక్ష్మికాంత, సుగుణ, మహేశ్వరి, షాహిన్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే గడప గడపకు కాంగ్రెస్

కోరుట్ల, ప్రభాతవార్త



నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునేందుకు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపడుతున్నామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గడప గడపకు తిరుగుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది తప్పా అభివృద్ధి చెందలేదన్నారు. పేద ప్రజలకు భార మోపాడే తప్పా మేలు చేయలేదని తెలిపారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎన్నికల సమయంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ చేస్తానని చెప్పారని, కానీ రెవెన్యూ డివిజన్ అయినా కూడా సరైన వసతులు కల్పనలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కేసీఆర్ మాటలు చూసి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాటలు నేర్చుకున్నాడని, మాటల గారడి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికల సమయం రాగానే వీళ్లకు కుల సంఘ భవనాలకు ప్రొసిడింగ్‌లు గుర్తుకు వస్తాయని, ప్రొసిడింగ్‌లు పేపర్లకే పరిమితం కానీ అవి డబ్బులు వచ్చేది లేదన్నారు. బీసీ బందు అని మొదలు పెట్టి కనీసం గ్రామానికి 5గురికి సైతం ఇవ్వలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలను ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, మాజీ కౌన్సిలర్ ఖయ్యూం, కార్యదర్శులు నర్సయ్య, సత్యనారాయణ, ఏలేటి మహిపాల్‌రెడ్డి, రిజ్వాన్, బారీ, లక్ష్మణ్, జలేందర్, అజయ్, అంజిరెడ్డి, గూడ శ్రీకాంత్, నర్సక్క పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో యువతి మృతి

### -హత్యనా..? ఆత్మహత్యనా..?

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన ఓ యువతి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం బంక శ్రీనివాస్‌రెడ్డి తన భార్యతో కలిసి హైదరాబాద్‌లో ఓ గృహ ప్రవేశానికి వెళ్లారు. వారు వెళ్తున్న సమయంలో పెద్ద కూతురు బంక దీప్తి (24), చిన్నకూతురు బంక చందనలు ఇంట్లోనే ఉన్నారు. రాత్రి 10గంటల వరకు ఇద్దరు కూతుర్లతో ఫోన్ మాట్లాడి ఉదయం వస్తామని తెలిపారు. ఈ క్రమంలో ఉదయం సమయంలో పెద్ద కూతురు దీప్తికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, చిన్న కూతురు వందనకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావ డంతో అనూమానం వచ్చిన శ్రీనివాస్‌రెడ్డి ఇంటి పక్కన వ్యక్తి సమాచారం ఇచ్చారు. ఆ వ్యక్తి ఇంట్లోకి వెళ్లి చూడగా దీప్తి మృతి చెంది ఉండగా, చందన లేకపోవడాన్ని శ్రీనివాస్‌రెడ్డికి, పోలీసులకు తెలిపారు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి పరిశీలించి, వివరాలు సేకరించారు. మృతుని తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా చిన్న కూతురు చందన ఓ యువ కునితో కలిసి బస్టాండ్‌లోకి రావడాన్ని సీసీ కెమెరాలో గుర్తించారు. చందన యువకునితో వెళ్లే క్రమంలో వారించడంతో హత్య చేశారా..? లేదా చందన యువకునితో వెళ్లిపోవడంపై మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. యువతి మృతికి కారణం పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా తెలియజేస్తామని కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

# పట్టపగలే మహిళ దారుణహత్య..?

### -రాయికల్‌లో అలజడి

### -డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలో పట్టపగలే ఓ మహిళను హత్య చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు వివరాల ప్రకారం పట్టణంలో 9వ వార్డులో గల నాగారం వీధికి చెందిన కోల జల (48)అనే వివాహిత పట్టపగలే తన ఇంట్లోనే హత్యకు గురైంది. మృతురాలి భర్త సత్తయ్య, ఆమె కుమారుడు శేఖర్‌లు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లగా, ఆమె కూతురు సైతం పట్టణంలోనే ఒక వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. అల్లుడు సైతం ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. జల ఇంట్లో ఒంటరిగా ఉంటూ బీడీలు చుడుతూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు జలపై దాడి చేసి హతమార్చి పారిపోయారు. స్థానికులు గమనించి ఆమె వద్దకు వెళ్లి పిలువగా, ఆమె లేవకపోవడంతో పోలీసులకు సమాచారం అందజేశారు. ఏఎస్సై దేవేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి,



రూరల్ సీఐ ఆరీఫ్‌అలీఖాన్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్, వేలి ముద్రల సిబ్బందితో విచారణ చేపట్టారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు వివరించారు

# తహసీల్దార్‌కు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన నూతన తహసీల్దార్ వీరసింగ్‌ను మంగళవారం తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని అని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారుల, నాయకుల సహకారంతో మండలంను అభివృద్ధి పథంలో తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐలు సురేష్, రాజేష్, జూనియర్ అసిస్టెంట్‌లు మల్లేష్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన కనుక వికాస్, బైండ్ల వినిత్, తిమ్మాపూర్‌గ్రామానికి చెందిన అరుణ్ గత కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందగా విద్యుత్ శాఖ నుండి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున 15లక్షలు మంజూరు అయ్యాయి. ఇట్టి చెక్కులను మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కల్వకుంట్ల సంజయ్, ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, విద్యుత్ శాఖ ఎడి దురిశెట్టి మనోహర్, సర్పంచ్ గంగాధర్, నాయకులు జాజాల జగన్, రావు, రమేష్, దేశెట్టి జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

విద్యుత్ మానవుని జీవితంలో వెలుగులు నింపుతుందని, దైనందిన జీవితంలో అన్ని అవసరాలకు విద్యుత్ ప్రధానమని కానీ విద్యుత్ వాడకంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా మెలగాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఇంటి యాజమానిని కొల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అందుకు ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కాగా గత కొన్ని నెలల క్రితం విద్యుత్ ప్రమాదాల వల్ల మృతి చెందిన కుటుంబాలకు రూ.20లక్షల చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మంగళవారం అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ పంప్ సెట్ స్టార్టర్‌కు ఫైబర్ బాక్స్‌లు అమర్చుకోవాలన్నారు. గత తొమ్మిది సం.లలో కోరుట్ల నియోజకవర్గంలో 98 మంది మనుషులు, 194 పశువులు విద్యుత్ ప్రమాద బారిన పడి మృతి చెందారాని అందుకు సంస్థ తరుపున సుమారు రూ.5కోట్ల 33లక్షలు పరిహారం బాధిత కుటుంబాలకు అందించనట్లు తెలిపారు. కాగా పరిహారం అందుకున్న వారిలో డబ్బా గ్రామానికి చెందిన కనుక దేవ, బైండ్ల సంజీవ, వెల్లుల్లకు చెందిన కానూరు సందీప్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చితారి జమునలున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మెట్‌పల్లి ఎంపిపిలు భీమేశ్వరి, సాయి రెడ్డి, జడ్పిటిసి భారతి, సర్పంచ్‌లు గంగాధర్, హేమలత, ఎంపిటిసిలు సుజాత, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, ఎడిఈలు మనోహర్, శ్రీనివాసరావు, ఏఈలు నరేందర్, శ్రీనివాసరావు, ఏఈలు అమరేందర్, రవి, సతీష్, శివకుమార్‌లు పాల్గొన్నారు.




# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలను, పెన్నులను ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను అధిగమించాలని చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత, మాజీ అధ్యక్షుడు నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, ఉపాధ్యాయులు అల్లాడి ప్రదీప్, తులసి వేణుగోపాల్, సభ్యుడు జెడి సుమన్, నాంపల్లి రమేష్, జింక శ్రీనివాస్, కుర్మ గంగారెడ్డి, అలిశెట్టి మోహన్, అనంత్‌రెడ్డి, రెబ్బటి రాజేందర్, భూమేశ్వర్, బొల్లం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీయం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని రాజారాం తండా గ్రామానికి చెందిన లకావత్ లాస్య రాజేందర్‌కు సీయం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 17వేలు మంజూరీ కాగా జడ్పీటీసీ నాగం భూమయ్య ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా తోర్పాడునందించేందుకు గానూ సీయం రిలీఫ్ ఫండ్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడుద బాలమల్లేశం, గ్రామ సర్పంచ్ సరితరవీందర్, ఉపసర్పంచ్ చంద్రునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సోమ దేవేందర్, నాయకులు మెగ్యానాయక్, అంజయ్య, సంత్‌నాయక్, భూక్యా లక్ష్మీనాయక్, సంతోష్, పంతులు, రెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రాఖీ పౌర్ణమి కానుగా గ్యాస్ సిలెండర్ ధర తగ్గింపు

కోరుట్ల, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి కానుకగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర తగ్గిస్తూ గుడ్ న్యూస్ తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించు ఎల్పిజీ సిలిండర్‌పై రూ. 2వందలు, ఉజ్వల స్కీం లబ్ధిదారులకు అదనంగా మరో రూ. 2వందలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మెలుమూరి రాజమురళి, కలాల సాయిచందు, రాజశేఖర్, సాయికుమార్, నవీన్, వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జైగణేష భక్తి సమితి రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్

కోరుట్ల, ప్రభాతవార్త



జైగణేష భక్తి సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన రేగుల శ్రీకాంత్‌ను నియమిస్తూ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఎ.జైన్‌కుమార్‌చారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం రెండు సంవత్సర కాల వ్యవధి ఉంటుంది. నూతనంగా ఎన్నికైన శ్రీకాంత్ మాట్లాడుతూ జైగణేష భక్తి సమితి ఆదేశానుసారం ముందుకు సాగుతామన్నారు. తన నియామానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతామన్నారు.

# యావర్‌రోడ్డు విస్తరణ జీవో ఒక ఎన్నికల స్టంట్ మాత్రమే

- తక్షణమే యావర్‌రోడ్డు విస్తరణ చేపట్టాలి
- హామీని మరిచిన ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



యావర్‌రోడ్డు విస్తరణ జీవో ఒక ఎన్నికల స్టంట్ మాత్రమేనని బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి అన్నారు. యావర్‌రోడ్డు విస్తరణలో జాప్యాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయ ముట్టడికి యత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, బిజెపి శ్రేణులకు మధ్యతోపులాట జరిగింది. బిజెపి శ్రేణులు కాసేపు రోడ్డుపై అక్కడే బైఠాయించి మున్సిపల్ కమిషనర్ బయటకు రావాలంటూ నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అనిల్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ 2017లో మంత్రి కెటిఆర్ జగిత్యాలకు వచ్చినప్పుడు మా ఎమ్మెల్యేను గెలిపిస్తే యావర్‌రోడ్డు విస్తరణ చేస్తామని పేర్కొన్నారని, 2018 ఎన్నికల్లో యావర్‌రోడ్డు విస్తరణను గెలిచాక 100 రోజుల్లో చేస్తామని మోసపూరిత హామీతో గెలుపొందిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, 100 రోజుల్లో ఎన్నికలు వస్తుంటే ఇంకెప్పుడు విస్తరణ చేస్తారని రవీందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎసిఎస్ రాజు, సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, అల్లాల భగవంతురావు, చీటి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్ గుర్రం రాము, లింగాల శ్రీకాంత్ రావు, ఆరవ లక్ష్మి, లక్ష్మారెడ్డి, కిషోర్‌సింగ్, బదే శంకర్, మాడిశెట్టి మల్లేశం, విద్య ఠాకూర్, నారాయణరెడ్డి, ఎడ్మాల వెంకటరాజం, బొజ్జెట్టి ప్రభాకర్, తుమ్మల గంగారాం, వేముల సునీల్, కొక్కర మల్లేష్, గోరికర్ మహేందర్, భరత్ మారుతి, రాజారెడ్డి, మొక్కొండ రాజశేఖర్, బుర్ర ప్రమోద్, మహేందర్, అజయ్, రాజు, శ్రీను, భూమయ్య, జ్ఞానేశ్వర్, సతీష్ సత్యం, సాయి, కోల రాజ్ కుమార్, అశోక్, సంతోష్, నారపాక ప్రభాకర్, అనిల్, శ్రీనివాస్, రమేష్, రాజశేఖర్, దేవరాజం, గంగరాజం, సురేష్, ప్రకాష్, అజయ్, భూమయ్య, జలేంధర్, మధు, వంశీ, ప్రవీణ్, రాజు, మల్లేష్, మల్లికార్జున్, మహేందర్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన సర్కారుకు నివేధించండి

## కలెక్టరేట్‌లో టిడిపి నేతల వినతి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ సర్కారు రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో హామీలిచ్చి విస్మరించిందని ప్రభుత్వ వైఫల్యాలను నివేధించాలని టిడిపి నేతలు కోరారు. మంగళవారం రాష్ట్రం సర్కారు వైఫల్యాలపై టిడిపి నేతలు నిరసనతో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ గత సాధరణ ఎన్నికల్లో వివిధ సందర్భాల్లో సిఎం కెసిఆర్ సర్కారు రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనార్టీలకు గిరిజనులకు, దళితులకు అనేక హామీలిచ్చిందన్నారు. ఏండ్లు గడుస్తున్నా హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 22 లక్షల మంది ఇండ్లు లేని నిరుపేదలుంటే 3 లక్షల డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని చెప్పి పూర్తిస్థాయిలో నిర్మించక విఫలమైందన్నారు. స్వంత స్థలం ఉన్నోళ్లకు 5 లక్షలు ఇస్తామని ఇప్పుడు 3 లక్షల పేరుతో అమలు పనిని మూడు రోజులకే ముగించిందన్నారు. 2 లక్షల పోస్టులు ఖాళీ ఉంటే 80 వేలకు నోఫికేషన్ ఇచ్చి లీకుల పేరుతో యువతను మోసగిస్తోందన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని దీంతో బ్యాంకులు వడ్డీతో ఇచ్చే రుణమాఫీ వడ్డీకే సరిపోతుందన్నారు. దళితులకు 3 ఎకరాలు, గిరిజనులకు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, 6 వేల నుంచి 12 వేల కోట్ల నిధులతో సంక్షేమాన్ని అమలు చేయడాన్ని విస్మరించిదన్నారు. ఈ కార్యక్రమంలో



టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు ఒరుగంటి భార్గవ్‌రామ్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కినపెల్లి కాశినాథం, టిడిపి నాయకులు బత్తుల కొండయ్యయాదవ్, సోమ నారాయణరెడ్డి, కొండ శ్రీధర్, సాన రాములు, మోర గణేష్, బొల్లారపు రాజేశంతో పాటు పలువురు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించండి

## శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని అప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని డిఆర్ఎస్‌బి రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. కృష్ణ అన్నారు. ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆర్ఎస్సై కృష్ణ పాల్గొ




న్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై నడిచేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తూ రోడ్డుకు ఎడమ వైపు నడవాలని సూచించారు. మైనర్లు చర్యలకు గురవుతారన్నారు. మైనర్ల వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమైన మరణాలకు దారితీసినా వారి తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకొని ఇతరులకు మార్గదర్శకులు కావాలని ఆర్ఎస్సై కృష్ణ కోరారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ ముసిపట్ల రాజేందర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతన జగిత్యాలలో తెలుగు భాష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు పాటల పోటీలు అంతాక్షరి పోటీలు కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ఆనందరావు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రపంచీకరణ సందర్భంగా ఆంగ్ల భాషకు అధిక ప్రాధాన్యమిస్తూ తెలుగు భాష మృతి భాషగా మారే అవకాశం ఉందని అందరూ తెలుగుని అభ్యసించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు



ఉపాధ్యాయురాలు అరుణ, స్వరూప, ఉపాధ్యాయులు రజిత, విద్య, సురేందర్, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన అయ్యప్ప ప్రతిష్ఠ మహోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీ పాదుకా పీఠం ఆధ్వర్యంలో అయ్యప్ప ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా దండం రాజు, ఫనీంద్ర రావు ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ గురు ప్రార్థన వరుణాయనం, గోపూజ, శ్రీ మహా గణపతి పూజ లాంటి కార్యక్రమాలు నిర్వహించి స్వాముల నేత్ర పర్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జగిత్యాల వార్త



# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ముందస్తు రక్ష బంధన్ వేడుకలు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణం లోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ముందస్తు రక్ష బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్ష బంధన్ యొక్క పవిత్ర మైన రోజున, దేశ వ్యాప్తంగా ఉన్న సోదరీ మణులు తమ సోదరుల మణికట్టు చుట్టూ రాఖీ అనే పవిత్రమైన దారాన్ని కట్టుకుంటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 6 ఫీట్ల రాఖీని ప్రదర్శించారు. దేశ సరిహద్దుల్లో దేశానికి రక్షణగా ఉంటున్న సైనికుల వేషధారణలో ఉన్న విద్యార్థులకి రాఖీని కట్టి సైనికుల పైన వారికి ఉన్న ప్రేమని చాటారు. విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ మాట్లాడుతూ మన వాడుక భాషను మనం బతికించుకున్నప్పుడే మన సంస్కృతి సజీవంగా నిలిచినప్పుడే తెలుగు అస్తిత్వం నిలబడుతుందని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి రాపర్తి శ్రీనివాస్, ఎంతో మాధుర్యంతో కలిగిన తెలుగు పదముల సొంపు, పద్య నిర్మాణ క్రమము పద్యం చదివే విధానం తదితర విషయాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సత్యప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్సూర్ సుల్తానా, ఐక్యూ ఎసి సమన్వయకర్త డాక్టర్ హరి జ్యోత్ కౌర్, ఎం. శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, డాక్టర్ కె. కిరణ్మయి, డాక్టర్ ఎ. జ్యోతిలక్ష్మి, ఎన్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా నోడల్ అధికారి డాక్టర్ పడాల తిరుపతి, శంకరయ్య, మానస, కొండ సంతోష్‌కుమార్, తదితర ఉపన్యాసక బృందం పాల్గొన్నారు.

# సర్వ శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియామకమైన సర్వ శిక్ష ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆ ఉద్యోగులకి నిరాశ ఎదురైంది. వారిని వెంటనే బేసిక్ పే మంజూరు చేస్తూ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్య వ్యవస్థకు వెన్ను దన్నుగా ఉండే సర్వ శిక్ష ఉద్యోగులకు కల్పించే అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. సర్వశిక్షలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు రెగ్యులర్ ఉద్యోగుల్లాగా 1080 రోజుల ప్రసూతి సెలవులతోపాటు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఎల్జీ గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గ రజక,నాయి,బ్రాహ్మణ కుల సంఘాల సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బట్టల,తల మురికే కాదు సహజ మురికిని తీసేసేత్తా రజకులకు నాయి బ్రాహ్మణులకు ఉందన్నారు. సమాజంలో రజకుల నాయి బ్రాహ్మణుల పాత్ర సైతం చాలా కీలకమని వారి సేవలను అందరూ గుర్తించాలని అన్నారు.సిఎం కెసిఆర్ 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని,కులవృత్తులను ప్రోత్స హించడంలో కెసిఆర్ పాత్ర కీలకమని అన్నారు.కులమత బేధం లేకుండా అన్ని వర్గాలకు కళ్యాణ లక్ష్మి, రైతుబంధు,రైతుభీమా పథకాలు అందిస్తు న్నామని,దేశంలో ఎక్కడా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు.గతంలో రజకులు నాయి బ్రాహ్మణుల స్థితిగతులపై కులవృత్తులపై ఏ ప్రభుత్వం కూడా ఆలోచన చేయలేదని నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన చేశారని అన్నారు.నేడు కులవృత్తిలు అంతరిం చకుండా ప్రోత్స హానికి లక్ష రూపాయలు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,రజక,నాయి బ్రాహ్మణకుల సంఘాల నాయకులు మానాల కిషన్,మర్రిపెల్లి నారాయణ,రాచర్ల విజయ్, శ్రీనివాస్,పోచయ్య,శేఖర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రతికార్యకర్త రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ..... మరో మూడు మాసాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బూత్ కమిటి సభ్యులు కీలకంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సి డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, నిరుద్యోగ యువత డిక్లరేషన్ తో పాటు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ తదితర హామీలను ప్రజలకు వివరించాలని అన్నారు. తాను 4 సార్లు ఓడిపోయినప్పటికి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని, ఎన్నికలకు ముందు ఈ ప్రాంతానికి వచ్చి ఓట్లు అడిగే నాయకులను ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తర్రె మనోహార్, డిసిసి కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, నాయకులు పల్లి గంగాధర్, ఎర్రం గంగ నర్సయ్య, గుగ్గిళ్ళ



వెంకటేశం, గందం మనోజ్, తర్రె లింగం, కట్కూరి దాసు, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్, పరంధం తో పాటు బూత్ కమిటి సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐ జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో 2కె రన్

సైదాపూర్, ప్రభాత వార్త:



మంగళవారం ఎస్ఐ జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదిన దినోత్సవం సందర్భంగా కొత్త బస్‌స్టాండ్ నుండి 2 కె రన్ ప్రారంభానికి వచ్చిన హుజురాబాద్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎల్. జీవన్ రెడ్డి, హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్కెపల్లి గ్రామ సర్పంచ్ కొండ గణేష్ పాల్గొని ఏసిపి, సిఐ, ఎస్ఐ లను సన్మానం చేశారు. అలాగే రన్‌లో పాల్గొని గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. వారిలో బాలికలలో ప్రథమ బహుమతి జంపాల అక్షయ, ద్వితీయ బహుమతి జంపాల శృతి, తృతీయ బహుమతి కొండ అభినయ, బాలురలో ప్రథమ బహుమతి గుళ్ళ సంతోష్, ద్వితీయ బహుమతి సుంకె వంశీ, తృతీయ బహుమతి గుళ్ళ కార్తీక్ లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ ఎంపిటిసి తొంట ఓదెలు, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విద్యాన్ రెడ్డి, రన్నర్ అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్, సామాజిక సేవకులు గాదెపాక కుమార్, రాజా, సైదాపూర్ మాజీ సర్పంచ్ పోలోజు రాజు, విద్యార్థి నాయకులు మొలుగూరి హరికృష్ణ, సైదాపూర్ వార్డు సభ్యులు బోనగిరి అనిల్, మాదెపు రాహుల్, దొంత సురేష్, వేముల సురేష్, బండారి శరత్, గడ్డం అరవింద్, పిటి టీచర్లు, విద్యార్థులు, ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గోదావరిఖని టూటౌన్ పోలీసుల అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఎస్ఐ చంద్రశేఖర్ సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పోలీసులకు విద్యార్థినీలు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు సుధాకర్, రామలక్ష్మి, పోలీస్ సిబ్బంది, టీచర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా రాజ్యశ్యామల చండీ యాగం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం స్వగృహంలోని వ్యవసాయక్షేత్రంలో మంగళవారం రాజ్య శ్యామల చండీ యాగం వైభవంగా నిర్వహించారు. యాగంలో భాగంగా సోమవారం వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో ఉదయం గణపతిపూజ, పుణ్యవచనం, పంచగవ్యప్రోషణ, అంకురార్పణ, నిర్వహించి సాయంత్రం చండీ పారాయణం, భగళాముఖీ, వనదుర్గ మూల మంత్రాలు చేశారు. నవశ ఖీరా, ప్రత్యంగిర, భగళాముఖీ, సహితా వనదుర్గ యాగా లను నిర్వహిం చారు. అనంతరం రాజ్యశ్యామల, చండీయాగం, నవ చండీ యాగాలు పూర్ణహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా మృత్యుంజయం మాట్లాడుతూ 11 మంది వేద పండితులచే యాగం నిర్వహించినట్లు తెలిపారు. వేద పండితులు ముంగార రాఘవేంద్రశర్మ, తిప్పావార్జుల వంశీకృష్ణశర్మ, నాగపణిశర్మల ఆధ్వర్యంలో వేద పండితులు యాగ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాజ్యశ్యామల, చండీ యాగం పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మెట్‌పల్లి వార్త



# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములుగౌడ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ అదికారంలోకి వస్తే ఆమలు చేసే పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నంచర్ల, లింగాపూర్ సర్పంచ్‌లు గోలి మహేందర్ రెడ్డి, ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, నాయకులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, ఒరుగల శ్రీనివాస్, కదారి తిరుపతి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, ఆరికట్ల సంజీవ్, వద్లూరి ప్రవీణ్, ఆరికట్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పేకాటరాయుళ్ళ పై కొరడా విసురుతున్న ఎస్ఐ జన్ను ఆరోగ్యం

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలం బొత్తలపల్లి గ్రామంలో నలుగురు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తన సిబ్బందితో పేకాట ఆడుతున్న స్థావరానికి చేరుకుని చూడగా పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. గండికోట సంపత్(43) గండికోట కుమార్ (28), ముంజ శ్రీకాంత్ (31), గండికోట పరశరాములు పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నున్న నగదు 4060 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. వారిని పట్టుకునేందుకు చాకచాక్యంగా వ్యహరించిన పోలీస్ సిబ్బంది రాజు, రఫీలు పాల్గొన్నట్లు ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు.

# ఎమ్మెల్యే రసమయికి కళాకారుల కృతజ్ఞతలు


మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 29 :



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి కళాకారులకు పిఆర్‌సి-2020ఉత్తర్వులను అనుసరించి 30శాతం వేతనాలను పెంచుతూ ఉత్త ర్వులు జారీ చేసిన శుభ సందర్భంగా మంగళవారం సీఎం కేసీఆర్, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంస్కృతి కళాకారులు అండగా ఉంటా మని కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు కళాకారులు సన్మానం చేపట్టారు.

# మెట్ల మార్గమున సుందరగిరి గుట్ట ఎక్కేద్దాం రండి

చిగురుమామిడి, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సుందరగిరి గ్రామ శ్రీవేంకటేశ్వర ఆలయం మరో తిరుపతి వలే విలసిల్లుతున్నది. గ్రామంలో ఆలయంతో బాటు గుట్ట పర్యాటక ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. మెట్ల మార్గంలో నడుచు కుంటూ అలసట కలగకుండా గుట్టపైకి ఎక్కవచ్చు. గుట్టపైన వెంకన్న ఆలయంతో బాటు శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. గుట్టపైన వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునే ముందు కోనేరులో స్నానం చేయటానికి నీటి వసతి ఉన్నది. ఈ కోనేరులోని నీరు ఏ సీజన్‌లో అయినా ఎండి పోకుండా ఉండటం ఈ కోనేరు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఇక గుట్ట పైన పరిశుభ్రమైన త్రాగునీరు కూడా పాలగుండంలో లభిస్తుంది. గుట్ట చుట్టుగల ప్రకృతిని ఆస్వాదిస్తూ విహార బోజనాలు చేస్తూ, కోతుల విన్యాసాలను తిలకిస్తూ చిన్నా పెద్ద సంతోషంగా ఈ శ్రావణంలో గడుపవచ్చు.





ఇంకా ఈ గుట్టపై నుండి ఎల్ఎండీ డ్యాం అందాలను, నీటిని కూడా చూడవచ్చు. గుట్ట చుట్టు గల ప్రాంతంలో నీటితో నిండిన చెరువులు, కుంటలు కళ కళలాడుతూ దర్శణం ఇస్తాయి. ప్రకృతి రమణీయ దృశ్యాలను కెమెరాలో బంధించి భద్రపరుచుకోవచ్చు. ఒకప్పుడు ఈ గుట్ట ఎక్కాలంటే ఎన్నో కష్టాలు పడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ కష్టాలే లేవు. దాతల విరాళాలు, చందాలు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థ వారి సహకారంతో గుట్టపై వరకు మెట్లు వేయగలిగారు. మరో వైపు నుండి గుట్టపైకి ఎక్కుటకు ఘాట్ రోడ్డు నిర్మాణం అంటూ వెంకన్న భక్తి పేరుతో లక్షలాధి రూపాయలు వసూలు చేసి నేటి వరకు కూడా ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేకపోయారు. ఇటు మెట్ల మార్గం, అటు భవిష్యత్‌లో ఘాట్ రోడ్డు రెండు వైపుల నుండి గుట్టెక్కి వెంకన్నను దర్శించుకొని భక్తితో బాటు మానసిక ఉల్లాసం శ్రావణ మాసాన్ని ఎంజాయ్ చేయొచ్చు. కానీ ప్రస్తుతం ఒక్క మెట్ల మార్గం మాత్రమే పూర్తి అయినది.

## విధులు సక్రమంగా నిర్వహించండి

రామగిరి-ప్రభాతవార్త



గడిచిన ఆరు నెలల్లో కనీసం 50 పనిదినాలు కూడా హాజరుకాని కార్మికులకు సిఎన్‌సిఓఏ క్లబ్ నందు మంగళవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఆర్జీ3, ఏపీఏ ఏరియాలో గైర్హాజరవుతున్న 106 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 46 మంది వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు. వారికి కమిటి ఆద్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎందుకు గైర్హాజరు అవుతున్నారని ఆరా తీసారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారు సంబంధిత డాక్టర్ వద్దకు వెళ్ళాలని, కార్మికులు గైర్హాజరు కారణంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటంలో ఇబ్బందులు ఏర్పడుతన్నాయని ఏపిఏజిఎం కే. వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకోని విధులకు సక్రమంగా హాజరుకావాలని సూచించారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని, ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## స్థానికుడికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గంలో స్థానికునికే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారించటంలో స్థానికేతర నాయకులు విఫలమయ్యారని, నియోజకవర్గ సమస్యలు స్థానిక నాయకులకు పూర్తిగా అవగహన ఉంటుందని, స్థానిక నాయకులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించి నియోజకవర్గ అభివృద్దికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది సాధ్యమని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధ్ర వెంకట్ రావు, కొమురయ్య తదితరులు ఉన్నారు.

## హాకీ క్రీడను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణిరుద్రమదేవి స్టేడియంలో హాకీ క్రీడను జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. హాకీ లేజండ్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకోని కేక్ చేసి హాకీ క్రీడను ఆడి ప్రారంబించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల భద్రత, షీ టీమ్, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ నేరాలు, మహిళల భద్రత, షీ టీమ్స్ ఉపయోగం, పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు తమ రక్షణ కోసం ప్రభుత్వం అమలుచేసిన చట్టాలను తెలుసుకోని ఉపయోగించుకోవాలన్నారు. బాలికలకు బాల్య వివాహాలు చేసి, బాధ్యత తీరిందని తల్లిదండ్రులు అనాలోచితంగా నిర్ణయాలు తీసుకొని బాల్య వివాహాలు జరపాలని ప్రయత్నం చేస్తే సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళల రక్షణ, భద్రత నేర నియంత్రణకు పోలీసుశాఖ కృషి చేస్తుందని పోలీసులకు అందరు సహకరించాలని, బ్యాంక్ లావాదేవీలను అసరాగా చేసుకుని మోసగాళ్ల నేరాలు చేస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని, తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మమత, శ్రీశైలం, రజిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## కనీస వేతనం అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



అశా వర్కర్స్‌కు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియి జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. మంగళవారం బైపాస్ కొండ లక్ష్మణ్ బాపూజి విగ్రహాం నుండి మంత్రి కేటిఆర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం ర్యాలీగా వెల్లి అశా వర్కర్లలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కార్యకర్తలుగా పల్లెలు పట్టణాలలో ఆరోగ్యన్ని కాపాడటం కోసం అశా వర్కర్లులు వారి ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న అశా వర్సర్లుకు ఇప్పటి వరకు కనీసం వేతనం అమలు చేయడం లేదని పనికి తగిన పారితోషకాలు కేవలం 7వేల నుండి 9 వేల రుపాయలు వరకు మాత్రమే వస్తున్నాయని అన్నారు. ఆరోగ్యాలకు కూడా ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఫిక్స్‌డ్ వేతనం 18 వేల అందంచాలని, పని భారం తగ్గించి జాబ్ కార్డు ప్రకటించాలని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అన్ని రకాల భీమా సౌకర్యాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు ముషం రమేష్ ,యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల, మోర అజయ్, భారతి, రాణి ,రేణుక ,రుచిత, సునంద, చంద్రకళ, లావణ్య, హెల్సి, స్వప్న మమత, లక్ష్మి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బ్రెడ్ రూం ఇండ్లను అందించకుంటే నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఆక్రమిస్తాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



అర్హులై కూడా డబుల్ బ్రెడ్ ఇండ్లును రాని వారికి ఇచ్చిన హామి ప్రకారం ఇంటి స్థలం పట్టా ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం వెంటనే అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాల్ కార్యలయం ఎదుట డబుల్ బ్రెడ్ రాని వారు ధర్న నిర్వహించారు. నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించడంతో ధర్నా చేస్తున్న లబ్దిదారులు పోలిస్ స్టేషన్ కు వేళ్లి అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముషం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్రభుత్వం డబుల్ బ్రెడ్ రూం ఇండ్ల విషయంలో పేదల విషయంలో బతుకులతో చెలగాడ మాడుతుందని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు పలు దపాలుగా సర్వేలు చేపట్టి అర్హులను గుర్తించడం జరిగిందన్నారు. డ్రా పద్దతిలో ఎంపిక చేయడం వలన దాదాపు 963మందికి డబుల్ బ్రెడ్ రూమం ఇండ్లు రాలేదని అందోళనలు, పోరాటాలు చేయడం పలితం వలన ప్రభుత్వం అధికారులు అందరికి ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి ఆర్ధిక స్థాయం అందిస్తామని ఇవ్వడం జరిగిందని అన్నారు. మున్సిపల్ పాలక వర్గం కేసిఆర్ శివారులో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని ప్లాట్లు కోట్టి 15 రోజులో వరకు పట్టాలు అందిస్తామని చెప్పాడం జరిగిందని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి పట్టాలు అందించ లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందిచి స్థలాం కేటాయించి ఆర్థిక సహాయం అందిచాలని అన్నారు. ఈ ధర్నాలో కోడం రమణ, సూరం పద్మ, వీరేశం, మోర తిరుపతి, స్వప్న, బాబు కవిత, లత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు శ్రావణ మాసం ఆరంభమైన వేళ



- మెట్ల మార్గమున సుందరగిరి గుట్ట ఎక్కేద్దాం రండి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సుందరగిరి గ్రామ శ్రీవేంకటేశ్వర ఆలయం మరో తిరుపతి వలే విలసిల్లుతున్నది. గ్రామంలో ఆలయంతో బాటు గుట్ట పర్యాటక ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. మెట్ల మార్గంలో నడుచుకుంటూ అలసట కలగకుండా గుట్టపైకి ఎక్కవచ్చు. గుట్టపైన వెంకన్న ఆలయంతో బాటు శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. గుట్టపైన వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునే ముందు కోనేరులో స్నానం చేయటానికి నీటి వసతి ఉన్నది. ఈ కోనేరులోని నీరు ఏ సీజన్‌లో అయినా ఎండి పోకుండా ఉండటం ఈ కోనేరు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఇక గుట్ట పైన పరిశుభ్రమైన త్రాగునీరు కూడా పాలగుండంలో లభిస్తుంది. గుట్ట చుట్టుగల ప్రకృతిని ఆస్వాదిస్తూ విహార బోజనాలు చేస్తూ, కోతుల విన్యాసాలను తిలకిస్తూ చిన్నా పెద్ద సంతోషంగా ఈ శ్రావణంలో గడుపవచ్చు. ఇంకా ఈ గుట్టపై నుండి ఎల్ఎండీ డ్యాం అందాలను, నీటిని కూడా చూడవచ్చు. గుట్ట చుట్టు గల ప్రాంతంలో నీటితో నిండిన చెరువులు, కుంటలు కళ కళలాడుతూ దర్శణం ఇస్తాయి. ప్రకృతి రమణీయ దృశ్యాలను కెమెరాలో బంధించి భద్రపరుచుకోవచ్చు. ఒకప్పుడు ఈ గుట్ట ఎక్కాలంటే ఎన్నో కష్టాలు పడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ కష్టాలే లేవు. దాతల విరాళాలు, చందాలు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థ వారి సహకారంతో గుట్టపై వరకు మెట్లు వేయగలిగారు. మరో వైపు నుండి గుట్టపైకి ఎక్కుటకు ఘాట్ రోడ్డు నిర్మాణం అంటూ వెంకన్న భక్తి పేరుతో లక్షలాధి రూపాయలు వసూలు చేసి నేటి వరకు కూడా ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేకపోయారు. ఇటు మెట్ల మార్గం, అటు భవిష్యత్‌లో ఘాట్ రోడ్డు రెండు వైపుల నుండి గుట్టెక్కి వెంకన్నను దర్శించుకొని భక్తితో బాటు మానసిక ఉల్లాసం శ్రావణ మాసాన్ని ఎంజాయ్ చేయొచ్చు. కానీ ప్రస్తుతం ఒక్క మెట్ల మార్గం మాత్రమే పూర్తి అయినది.

# లలితాదేవికి వెండి కిరిటం బహుకరణ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉప ఆలయంగా నెలకొన్న లలితదేవి అమ్మవారికి వెండి కిరిటాన్ని బహుకరణగా అందజేశారు. ఈ మేరకు కరీంనగర్ పట్టణానికి చెందిన సింహచలం సుజాత మధుసుదన్‌దంపతులు ఈ వెండి కిరిటాన్ని బహుకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా దాత సింహచలం మదుసుదన్ మాట్లాడుతూ తాను విగ్రహ ప్రతిష్టాపన రోజున అమ్మవారిని ప్రసన్నం చేసుకున్నానని ఈ మేరకు ఆ రోజు వెండికిరిటం లలితదేవికి అందజేస్తానని మొక్కుకున్నానని ఈ మేరకు మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని దాతలు సహకరించాలని కోరారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణ

- జగిత్యాల డిఎస్పీ వెంకటరమణ

- సుద్దపల్లిలో పోలీస్ కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం

**పెగడపల్లి - ప్రభాతవార్త :** సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణలో ఉంటాయని జగిత్యాల డిఎస్‌పి వెంకటస్వామి అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో మంగళవారం జగిత్యాల ఎస్పీ భాస్కర్ అదేశానుసారం మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, పెగడపల్లి ఎస్ఐ సతీష్ నేతృత్వంలో పోలీస్ కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు నివాసాలను తనిఖీ చేశారు. వాహనాలు తనిఖీ చేయగా సరిగా దృవ పత్రాలు లేని 55 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను పట్టుకున్నారు. గ్రామ పంచాయతీ కూడలిలో నిర్వహించిన సమావేశంలో డిఎస్పీ వెంకటస్వామి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో ప్రజల సహకారం అవసరం అన్నారు. అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా 100 మంది కాపలదారులతో సమానమని అన్నారు. గ్రామ కూడళిలలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బుల కోసం నేరాలకు పాల్పడుతున్నారని, తల్లితండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చెడు ఆలవాట్లకు బానిసైతే జీవితాలు సర్వనాశనం ఆవుతయన్నారు. రోడ్డు ప్రమాదాల వలన



అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల, జగిత్యాల రూరల్ సిఐలు బిల్లా కోటేశ్వర్, ఆరిఫ్ ఖాన్, పెగడపల్లి, మల్యాల, కొడిమ్యాల, బుగ్గారం, జగిత్యాల రూరల్ ఎస్ఐలు సిహెచ్ సతీష్, కుమారస్వామి, వెంకట్ రావు, సుధాకర్, సంధీప్, ఎఎస్ఐ సత్తయ్య, సర్పంచ్ నేరెళ్ల హారిక గంగాధర్, ఎంపిటిసీ సభ్యులు సింగసాని విజయలక్ష్మీ స్వామి, ఉప సర్పంచ్ కోటగిరి గంగాధర్, డివిజన్ 40 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న 24 రోజుల హుండీ ఆదాయం

- కోటి, 70 లక్షల, 50 వేలు



**వేములవాడ ప్రభాతవార్త:** వేములవాడ రాజన్న 24 రోజుల హుండి ఆదాయం కోటి 70 లక్షల 50 వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కృష్ణప్రసాద్‌తెలిపారు. 199 గ్రాముల బంగారం, 15 కిలోల250 గ్రాముల వెండి సమకూరింది. ఆలయ ఈఓ శ్రీకృష్ణ ప్రసాద్, కరీంనగర్ ఏసి చంద్రశేఖర్, ఆలయ ఉద్యోగులతోపాటు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి - అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మాతా శిశు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి నూతన అంబులెన్స్‌ను మంజూరు చేయగా మంగళవారం అంబులెన్స్‌ను మాతా శిశు ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి 500 కోట్లతో మంజూరు చేసిన మెడికల్ కాలేజి పనులను పరిశీలించి,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మెడికల్ కాలేజి నిర్మాణం కోసం ఇటీవల 200 కోట్ల రూపాయలు సైతం ముఖ్యమంత్రి కేటాయించారని నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్,సూపరిండెంట్ రాములు,ఆర్ఎంవో చంద్రశేఖర్, కౌన్సిలర్‌లు కూతురు రాజేష్,కుసరి అనిల్,చుక్క నవీన్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,ఆనంద్‌రావు,రామ్మోహన్‌రావు,ఓల్లెం మల్లేశం,బ్రహ్మాండభేరి నరేష్, డిష్ జగన్,కోటేశ్వర రావు, లక్ష్మణ్, బిక్షపతి, ఉదయ్, శేఖర్, పవన్‌గౌడ్, రాము, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య సేవల విస్తరణ కై ఆరోగ్య ఉప కేంద్రాలు

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

**మల్యాల, ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు విస్తరణ కై ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. మంగళవారం ఆయన మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఆరోగ్య ఉప కేంద్రంకు శంఖుస్థాపన చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఇందులో భాగంగానే పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించేందుకు పల్లె దవాఖానాలను కూడా ఏర్పాటు చేస్తుందని గర్భిణీలకు పోషక పదార్థాలతో పాటు కిట్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. అనంతరం ఆయన మల్యాలలోని రైతు వేదికలో మండలానికి చెందిన 24 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు, మల్యాల, పోతారం, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఎంపిటిసి సామాల రేణుక దేవరాజం, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, నాయకులు మునుగూరి రాకేష్, మునుగూరి రంజీత్, పూదూరి చందు, తైదల గణేష్, కొంక నర్సయ్య, జున్ను సురేందర్, రియాజ్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.



# ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యం

- నూతనంగా 12 బ్రాంచీలకు రిజర్వ్ బ్యాంకు అనుమతులు

- 23 సంవత్సరాలలో 42 బ్రాంచీలతో ఖాతాదారులకు సేవలు

- 7.02 లక్షల ఖాతాదారులతో 2339 కోట్లతో వ్యాపారం

- గాయత్రి బ్యాంకు సిఈవో వనమాల శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యమని గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు ప్రారంభించి 23 సంవత్సరాలు కావస్తుందని ఖాతాదారుల ఆదరభిమానాలతో ఇప్పటికీ 42 బ్రాంచీలకు అనుమతులు పొంది ఖాతాదారులకు సేవలు అందించడం జరుగుతుందన్నారు.ఇప్పటికీ బ్యాంకులో 374 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 160 మంది నూతనంగా ఉద్యోగులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1367.57 కోట్ల డిపాజిట్లు,రూ.971 కోట్ల నిలువ కలిగి మొత్తం 2339 కోట్ల వ్యాపారాన్ని చేస్తున్నామని 7.02 లక్షల మంది ఖాతాదారులు కలిగి ఉన్నామని రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులలో రెండవ స్థానంలో రెండు తెలుగు రాష్ట్రాలలో మూడవ స్థానంలో గాయత్రి బ్యాంకు ఉన్నదని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ డిజిటల్ సేవలు వినియోగదారులకు అందిస్తున్నామని ఈ ఆర్థిక సంవత్సరంలో 2700 వందల కోట్ల వ్యాపారం లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్ ఈ శ్రీలత,బ్యాంకు డైరెక్టర్ ఎ.రాజిరెడ్డి పాల్గొన్నారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా జయహో ఖేల్ భారత్.. జయహో ధ్యాన్‌చంద్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భారత హాకీ అనగానే అందరికి గుర్తుకొచ్చేది మేజర్ ధ్యాన్‌చంద్ అని, వారు చేసిన సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, అమూల్యమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకగా నిర్వహించినటువంటి జయహో ఖేల్ భారత్.. జయహో ధ్యాన్ చంద్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఒలంపిక్ క్రీడల్లో వారు ప్రదర్శించిన ఆట తీరు నేటికి భారతీయుల్లో ఒక మధురానుభూతిగా ఉండిపోయిందని తెలుపుతూ వారి సేవలను గౌరవిస్తూ వారి అందించిన విజయాలకు గౌరవంగా కేంద్ర ప్రభుత్వం వారి గౌరవార్థమై వారి పేరు మీద క్రీడాకారులకు అవార్డులను ప్రధానం చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు వారు చూపిన మార్గాన్ని అనుసరించాలని, తెలుపబడినటువంటి మార్గదర్శకాలను పాటించి ఘనవిజయాలను నమోదు చేయాలని, చరిత్రను తిరగరాయాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు ప్రదర్శించినటువంటి మహనీయుడు ధ్యాన్‌చంద్ మరువదు నిన్ను లోకం నాటిక చాలా ఆలోచింపజేసిందని, ధాన్యన్‌చంద్ అమర్‌హే, ధ్యాన్‌చంద్‌కి జై నినాదాలతో ప్రాంగణం మారుమోగింది. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆర్విన్ ట్రీ పాఠశాలలో జాతీయ ఆటల దినోత్సవం

**- తెలుగు భాషా దినోత్సవ వేడుకలు**




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ ఆటల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఆటల దినోత్సవాన్ని, అదేవిధంగా గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు మన దేశానికి చెందిన ప్రముఖ క్రీడాకారుల గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి.రమణరావు హాజరై భారత మాజీ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరు కూడా ఆటలకి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. తెలుగు భాషా దేశ భాషలందు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. తెలుగు తియ్యనైన భాష అని అన్నారు. గిడుదు రామమూర్తి తెలుగు భాష శాస్త్రవేత్తగా వెలుగొందారని తెలిపారు. వారు చేసిన కృషి ఫలితమే నేడు మన భాషను కాపాడుకోగలుగుతున్నామని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన తెలుగు భాషకు చెందిన నృత్యాలు, ఆటలకు సంబంధించిన వ్యాయామనృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

**- జాతీయ క్రీడా దినోత్సవం, రాఖీ పౌర్ణమి వేడుకలు**




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం, రాఖీ పౌర్ణమి వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఈ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు మంత్ర ముగ్ధులను చేశాయి. ఇందులో భాగంగా విద్యార్థులు వల్లె వేసిన శతక పద్యాలు, తెలుగు భాషా గేయాలు వీనుల విందుగా అందరి హృదయాలను ఆకట్టుకున్నాయి. క్రీడా దినోత్సవంలో భాగంగా విద్యార్థులు చేసిన క్రీడా విన్యాసాలు కనులవిందు కల్గించాయి. అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకలైన రాఖీ పౌర్ణమి వేడుకలతో పారమిత పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ.. దేశ భాషాలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాషా గొప్పతనాన్ని విద్యార్థి దశలో శారీరక వరంగా క్రీడల యొక్క ప్రాధాన్యాన్ని, సనాతన భారత దేశంలో అన్నా చెల్లెల్ల మధ్య ఉన్న అనుబంధాన్ని గురించి రాఖీ పండుగ వెనుక ఉన్న గొప్పతనాన్ని వివరిస్తూ కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదించి తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం, రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియింబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆరు నెలల ముందు వైన్ షాపులకు టెండర్లు నిర్వహించి కోట్ల రూపాయలు రాబట్టిన ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజు ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వని కారణంగా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్వాహకులు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వాన్ని నమ్ముకున్న ఆ కాలేజీలు కూడా ఇబ్బందుల పాలవుతున్నాయి అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి, ఆరోపించారు. విద్యాసంస్థల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఇబ్బంది కలిగించే ఈ ప్రభుత్వం, వీరి జీవితాలతో చెలగాటం ఆడకుండా వెంటనే కాలేజీలకు విద్యార్థుల ఫీజులు ప్రభుత్వం చెల్లించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఏఐఎఫ్బి చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, ఎఐఎఫ్బి చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్, కురువెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు.. ఆశ కార్యకర్తలకు అండగా ఉంటాం

**- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**-ఎమ్మెల్యేను కలిసిన ఆశ కార్యకర్తలు**

**- ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని అభయం**

**- ఆశ కార్యకర్తల వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ దే**

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కి రాఖీ కట్టిన ఆశ కార్యకర్తలు**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు ఆశ కార్యకర్తల వేతనాలు 1500ల కంటే ఎక్కువ ఉండేవి కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ సీఎం అయ్యాక ఆడబిడ్డలు కన్నీళ్ళు పెట్టొద్దనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ రెండు సార్లు వేతనాలు పెంచి అండగా నిలబడ్డారని అన్నారు.ఆశ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఆడబిడ్డలు అధైర్యపడొద్దని... ప్రభుత్వం అండగా ఉంటుందని దేశంలో ఎక్కడ లేని విధంగాతెలంగాణ రాష్ట్రంలోని ఆశ కార్యకర్తలకు రూ.9750 వేతనాలు ఇస్తూ ప్రభుత్వం అండగా ఉంటుందని,ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇల్లులేని ఆశకార్యకర్తలకు గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.3లక్షల సహాయం అందించడం జరుగుతుందని,ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు.



# పారమిత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సమన్వకర్తలు, పీఈటీలు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులచే క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెలిగించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ క్రీడా విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు రాష్ట్ర, జాతీయ క్రీడాకారులకు, మిత్రులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, వినోద్‌రావు, రాకేశ్, వియుఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, కోఆర్డినేటర్లు రాము, రవీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

# కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్‌గా పడాల రాహుల్ నియామకం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కరీంనగర్ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ జాతీయ నాయకత్వం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్‌ని నియోజకర్గ వ్యవహారల ఇంచార్జిగా, కో-ఇంచార్జిగా రాష్ట్ర కార్యదర్శి పులీ కృష్ణని నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రాజస్థాన్‌లో జరిగిన నవసంకల్ప్ చింతన్ శిబిర్ ఉదయ్ పూర్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నుండి యువకులకు 50% టికెట్‌లు ఇస్తామని ప్రకటన చేశారు. యువజన కాంగ్రెస్ నుండి కూడా క్షేత్ర స్థాయినుండి పనిచేస్తున్న వారిని గుర్తించి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పడం యువతకు పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు హర్షిస్తున్నారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ, ఐవైసీ ఇంచార్జి కృష్ణ అల్లవెరుకి, జాతీయ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్‌కి, ఐవైసీ జాతీయ కార్యదర్శులు సుర్బి ద్వివెది, ఖలీద్, రమేష్‌బాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డికి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కి, డిసిసి అధ్యక్షుడు సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## - పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు

ఒదెల, ప్రభాత వార్త:



ఒదెల మండలం భాయమ్మపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు మంగళవారం ఎలిగేడు, శివపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఓదెల మండలం భాయమ్మపల్లి గ్రామ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకి చెందిన ఆలేటి సంపత్ రెడ్డి, మారం సుధాకర్ రెడ్డి, మారం బుచ్చిరెడ్డి, విరోగని కృష్ణ, దోబిలి శ్రీనివాస్, అమ్మ నాగరాజు, తెల్సూరి రాజు, మంతపూరి రాజేం దర్, తెల్సూరి నరేష్, మద్దూరి దివాకర్, దుగ్యాల రాజు, మద్దూరి కుమార్, మద్దూరి సతీష్, ఊరడి చంద్రమౌళి, ఆయాల శ్రీనివాస్, మారం అన్వేష్ రెడ్డి, మద్దూరి సురేష్, మద్దూరి అఖిల్, మద్దూరి దివాకర్, ఆలేటి రాజు, మారం రవీందర్ రెడ్డి, మద్దూరి కుమారస్వామి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడల రాజు, సింగిల్ విండో డైరెక్టర్ ఆళ్ళ సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కంకణాల భాస్కర్ రెడ్డి, పడల నరేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభు

జమ్మికుంట, ప్రభాత వార్త:

భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, సిఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులలో మరోసారి ధర్మపురి నియోజకవర్గం నుండి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని తమ క్యాంప్ ఆఫీసులో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ.... కార్మిక నాయకుని నుండి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో పాటు ఉద్యమం చేస్తూ అంచలంచెలుగా ఎదిగి నేడు సంక్షేమ శాఖ మంత్రిగా రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది మంది విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం సౌకర్యాలను సమకూర్చేలా సమర్థవంతంగా నిర్వహిస్తు న్నారని, అదే విధంగా ఇటీవల పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకుని మెస్ చార్జీలు పెంపునకు తనదైన శైలిలో కృషి చేసి సిఎం కేసీఆర్ ఒప్పించి మెస్ చార్జీలు పెంపునకు కృషి చేశారని తెలిపారు. సిఎం



కేసీఆర్ కి, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వందలాది నూతన గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఓటు హక్కు పై అవగాహన కల్పించిన తహశీల్దార్ యాకన్న

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం ఓటు హక్కు వినియోగం పై అవగాహన తహశీల్దార్ బి. యాకన్న కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ యాకన్న మాటా డుతూ.... 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదు చేసుకోవాలని భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడడంలో ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా అవసరమని, ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యతగలదని ఓటు ఉన్నవారు ఓటు వేసి వారి హక్కును వినియోగిం చుకోవాలని విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆరేపల్లి రాజయ్య, ఆర్ఐ బి. రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు పంపిణి

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి ఉర్దూ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, నోట్‌బుక్‌లు, కంపాక్స్ బాక్సులు,పలకలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై ఆమెర్ అర్ఫాత్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు.నిత్యం ఉపాధ్యాయుల సూచనలను పాటీస్తూ,ప్రయోజకులు అయి,దేశానికి ఉన్నత సేవాఅందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో హెడ్‌మాస్టార్ ముజ్ఫర్, చార్టెడ్ అకౌంటెంట్ నదీముద్దిన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలునికి ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన తాళ్ళపల్లి వర్షిత్ తల్లిదండ్రులు రంజీత్ రజిత లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వర్షిత్ అనాథగా జీవిస్తున్న సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి తన అనుచరులతో ఆర్థిక సహాయం అందించేందుకు మంగళవారం ఆ బాలుని ఇంటికి అనుచరులను పంపించగా వారు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా గత మార్చి నుండి నెలకు 1000 రూపాయల ఉపకార వేతనం అందించడంతో పాటు భవిష్య త్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, అమృత ప్రభాకర్, లోకేష్, చిట్టీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్రాప్ దర్శన్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగం

## -ఏఈఓ నరేష్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

క్రాప్ దర్పన్ యాప్ ద్వారా రైతు తన పంట సమస్యను తానే గుర్తించుటకు ఉపయోగపడుతుందని ఏఈఓ నరేష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో క్రాప్ దర్పణ్ యాప్‌పై ఏఈఓ నరేష్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులు వరి, పత్తి పంటలలో వచ్చే రోగాలను, తెగుళ్ళను రైతులు సులభంగా గుర్తించి సస్య రక్షణ మార్గాలు తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్రాప్ దర్పన్ యాప్‌ని రూపొందించడం జరిగిందని స్మార్ట్ ఫోన్ కల్గి ఉన్న ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్ళి వెబ్‌సైట్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో గృహ నిర్మాణాలు చేసి అందిస్తున్న ఏకైక వెంచర్ అంజన టౌన్ షిప్

## - మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన అంజన టౌన్ షిప్

జమ్మికుంట, ప్రభాత వార్త:



మధ్య తరగతి ప్రజలకు గృహ నిర్మాణాలు పూర్తి చేసి అందిస్తున్న ఏకైక వెంచర్ అంజన టౌన్ షిప్. జమ్మికుంట పట్టణానికి అతి చేరువలో మెయిన్ రోడ్డును అనుకుని ఉన్న అంజన టౌన్ షిప్ మధ్య తరగతి ప్రజల సొంతింటి కళను నిజం చేసి నిరూపించింది. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజాచార్యుల దివ్య ఆశీస్సులతో మాచే ప్రారంభించిన ధర్మారం - జమ్మికుంటలో గల అంజన టౌన్ షిప్ లో గతంలో చెప్పిన విధంగా తూర్పు దిశలో 183.33 గజాలలో 1350 స్లాబ్ ఏరియాతో అన్ని హంగులతో నిర్మించిన ఇల్లు కేవలం 35 లక్షల రూపాయలతో నిర్మించబడిన మొదటి ఇల్లు సోమవారం ఉదయం నూతన గృహప్రవేశం చేసుకున్న జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి చెందిన వినియోగదారులు పాపయ్య వినోద దంపతులకు అందించడం జరిగింది. అంజన టౌన్ షిప్ అందించిన మొదటి ఇల్లు యజమానులను టౌన్ షిప్ యాజమాన్యం అభినందనలు తెలిపారు. దీనికి సహకరించిన మా శ్రేయోభిలాషులకు దైవసమానమైన కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా వీణవంక కేరళ పాఠశాలలో ఓనం పండుగ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంగళవారం ఓనం పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.... పాఠశాలను సుందరంగా అలంకరించి వేడుక నిర్వహించుకున్నమని అన్నారు. అంతేకాకుండా ఓనం పండుగ విశిష్టతను వివరిస్తూ పాతాళలోకధిపతియైన బలి చక్రవర్తిని భూమి పైకి ఆహ్వానిస్తూ పది రోజుల పాటు జరుపుకునేదే ఓనం పండుగ అన్నారు. మహాబలి పాలించిన సమయం మలయాళీలకు స్వర్ణయుగంతో సమానమన్నారు. బలిచక్రవర్తి పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని చరిత్ర తెలుపుతుందన్నారు. బలి చక్రవర్తి రాక్షాస రాజు అయినప్పటికి బలి చక్రవర్తిని గౌరవించేవారు అని అన్నారు. అందుకే బలి చక్రవర్తి ని గుర్తు చేసూకుంటూ జరుపుకునే పండుగే ఓనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- బిఆర్ఎస్‌లో పలువురి చేరికలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం మార్కండేయకాలనీ రాజ్యలక్ష్మి గార్డెన్స్‌లో పాలకుర్తి మండలం తక్కళ్లపల్లి బసంతనగర్‌కు చెందిన 100 మంది ముస్లిం మహిళలు, మరో 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కపి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముస్లింల సంక్షేమం జరుగుతుందని అన్నారు. షాదిముబారక్ పథకంతో ముస్లిం ఆడబిడ్డ పెళ్లిళ్లకులక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ముస్లిం మైనారిటీల పిల్లలు చదువుకోవడనాఇకి మైనారిటీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది సిఎం కెసిఆర్ అని అన్నారు. సిఎం కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్షని, రానున్న ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు



ఇంజపురి నవీన్, తంగెడ అనిల్ రావు, సర్వర్, ముస్తాఫా, మహేందర్, ఫయాజ్, అతిక్, రమేష్, కార్పొరేటర్ దాతు శ్రీనివాస్, కలువల సంజీవ్, కోల సతీష్ గౌడ్ తదితరులున్నారు.

# వరుస చేరికలతో బిఆర్ఎస్‌కు గట్టి పునాది


పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి పునాదులు పడుతున్నాయి. గత ఐదు సంవత్సరాల నుంచి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉంది. పలువురు ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారిలో ఉన్నారు. అలాంటి ఈ దశలో మరో సారి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పరిస్థితి మరింత మెరుగు పడుతుంది. వారం రోజుల నుంచి వరుస చేరికలు జరుగుతండటంతో పార్టీకి మరింత బలం చేకూరుతుంది. మండల పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ సమన్వయంతో గట్టి పునాది పడుతుంది. గత కొద్ది రోజుల క్రితం కుక్కలగుడూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ పత్తిపాక శంకరయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అదే దారిలో రెండు రోజుల క్రితం కుక్కగుడూర్‌కు చెందిన మాజీ సర్పంచ్, ఎంపిటిసి భర్త శ్రీపతి శంకరయ్య కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ తీర్థం తీసుకున్నారు. అలాగే ఈసాలతక్కళ్లపల్లికి చెందిన బిఎస్‌పికి చెందిన గాలిపల్లి దుర్గయ్య, కేశోరాంకు చెందిన కండె స్వామి, తిరుపతి, ఎం.ప్రభాకర్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మంగళవారం బసంతనగర్‌కు చెందిన 120 మంది మైనారిటీలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండల కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, బసంతనగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు తంగెడ అనిల్ రావు నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ చేరికల వల్ల బిఆర్ఎస్‌కు గట్టి పునాదులు పడుతున్నాయి. రానున్న మరికొద్ది రోజుల్లో మరికొంత మంది బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ తెలిపారు. బిఆర్ఎస్ రోజు రోజుకు తన స్థానాన్ని మరింత పదిల పరుచుకుంటుండగా, కాంగ్రెస్, బిజెపిలు కూడా అదే దారిలో పయనించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు దళిత బంధు ఇవ్వాలి

**- పారుపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద దళితులు ధర్నా**

ముత్తారం, ప్రభాతవార్త.



అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు ఇవ్వాలని ముత్తారం మండలం పారుపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద పారుపల్లి గ్రామ దళితులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల దళితులకు, అర్హులైన వారికి దళిత బంధు పథకం వర్తించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే ఈ దళిత బంధు పథకాన్ని ఇస్తున్నారని, ఇది సరైంది కాదని, దీంతో అర్హులైన నిరుపేద దళితులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక విషయంలో దృష్టి సారించి, అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఎడవేన సంపత్, పీక శంకర్, ఎడవేన కమలాకర్, ఇనుముల సురేష్, ఇనుముల ప్రదీప్, ఇనుముల కరుణాకర్, నీలం మధూకర్, కూనమల్ల రవి, పర్స కిషోర్, ఇనుముల సదయ్య, తదితరులున్నారు.

## పాఠశాల క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.

సెప్టెంబర్ 1, 2 తేదీల్లో చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే పాఠశాల క్రీడా పోటీలు (ఎస్‌జిఎఫ్) క్రీడలను విజయవంతం చేయాలని చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో వాలీబాల్, అథ్లెటిక్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఒకటవ తేదీన బాలికలకు, రెండవ తేదీన బాలురకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అన్ని గ్రామాల పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు

# ఘనంగా మంగళ గౌరీ వ్రతం వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక వైశ్య భవన్‌లో గల వాసవి మాత కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో మంగళవారం మంగళ గౌరీ వ్రతం వేడుకలను మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌరమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. పూజారి పారువేల్ల సంతోష్ శర్మ, మహిళలచే ప్రత్యేక పూజ చేయించారు. వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం కృషి చేయాలని టిఆర్‌టిఎఫ్ ప్రతినిధులు నంది కొండ విద్యా సాగర్, బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్‌లు ఉన్నారు. మంగళవారం చందుర్తి మండలంలో పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి, పూర్తి చేయాలని అన్నారు. పిఆర్‌సి కమిటీ వేసి వెంటనే ఐఆర్ ప్రకటించాలని, భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించచాలని అన్నారు. కేజీబివి, సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ బాధ్యులు పోతుగంటి రమేష్, లక్కే లక్ష్మి రాజం, మహేష్, లక్ష్మినారాయణ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## దర్గాకు చాదర్ సమర్పించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన నాగపూర్‌లోని సయ్యద్ తాజ్ బాబా దర్గాకి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చాదర్ సమర్పించారు. రామగుండం ఎమ్మెల్యేగా గెలిచేలా దీవించాలని బాబాను ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వేడుకున్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఎన్టీపీసీ కార్మికన్నలకు రాఖీ కట్టిన జడ్పిటిసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎన్టీపీసీ గేట్ ముందు కార్మికులకు పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు కష్టం వస్తే అర్ధరాత్రి వరకు కూడా కార్మికుల వెన్నంటే ఉండి వారి కష్టసుఖాల్లో పాల్పంచుకున్నామని, మీ అందరి ఆశీస్సులతో ముందుకు సాగుతున్నామని, ఆడబిడ్డకు అండగా ఉండాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో వారి వెంట సంపూర్ణ, రజిత, మంగ, రాజన్న, ప్రభాకర్, పవన్, తాజ్, వేణు, నారాయణ, రాయలింగు, వెంకటేష్ తదితరులున్నారు.

## ప్రారంభమైన అయ్యప్ప ప్రతిష్ట మహోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీ పాదుకా పీఠం ఆధ్వర్యంలో అయ్యప్ప ప్రతిష్ట మహోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా దండం రాజు, ఫనిౕంద రావు ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ గురు ప్రార్ధన వరుణాయనం, గోపూజ, శ్రీ మహా గణపతి పూజ లాంటి కార్యక్రమాలు నిర్వహించి స్వాముల నేత్ర పర్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఖమ్మంపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత హెల్త్ క్యాంప్‌ను మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికిఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎగ్సిబిషన్ ఆఫీసర్ పి.నర్సింహ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఎన్.అనిల్, ఎంఎల్‌హెచ్‌పిలు లావణ్య, దీప్తి, స్టాఫ్ నర్స్ సునీత, వీరేశం, ఆశాలు, సరిత, విజయ, జయ తదితరులున్నారు.

# యువత క్రీడా రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**-మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త: నేటి యువత క్రీడ రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ అరెల్లి చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఈమేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువకేంద్రం, నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడా స్ఫూర్తితో నేటి యువత వ్యవహరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఉత్తమ జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొంది స్తాయన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ వెంకట రాంబాబు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల



రమేష్, పిఇటి అస్మత్ సుల్తానా, నవతరం యువజన సంఘం అధ్యక్షులు జాగిరి సాయిగణేష్, చల్ల అనూష్, గంగు సంపత్, ఎముండ్ల రాకేష్, కొత్తసిద్దార్థ, బొడిగె శ్రీకాంత్, మునిగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు సిద్దార్థ విద్యార్థుల ఎంపిక

**- అభినందించిన విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ మేరకు ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో 2కెరన్ నిర్వహించి జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రశంసాపత్రం, మెమోంటోలతో అభినందించారు. తమ పాఠశాలలో విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనబోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌సి,ఎస్‌టి డిక్లరేషన్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన కోడం రజిత

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ప్రజాగర్జన చేవెళ్ల సభలో దళితుల, గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ఎస్‌సి,ఎస్‌టి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విడుదల చేసిన సందర్భంగా కృతజ్ఞతగా ఇల్లందకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, వారి అభ్యున్నతే ధ్యేయంగా గరీబీ హటావో 20 సూత్రాల పథకం, అలాగే నిరుపేదలకు అసైన్ భూమి పంపిణీతో పాటు మొన్న ప్రకటించినటువంటి ఎస్‌సి,ఎస్‌టి డిక్లరేషన్ చాలా సాహసోపేతమైన నిబద్ధత కలిగిన అంశం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా అడుగులు వేయడానికి పలు అంశాలను చేర్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలతో పాటు దళితులు, గిరిజనులు బాగుపడుతారని అన్నారు.

## సైనిక్ స్కూల్‌లో బోధించుటకు దరఖాస్తుల అహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాల ఎన్‌డిఏ, సిబిఎస్ఇ 11వ,12వ తరగతులకు 2023-24 విద్యాసంవత్సరానికి గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను అహ్వానిస్తున్నామని సైనిక్ పాఠశాల డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పిజి మొదటి శ్రేణి ఉత్తీర్ణత కలిగి, బి.ఎడ్. రెగ్యులర్ అభ్యర్థులు గుర్తింపు కలిగిన యూనివర్సీటి నుండి ఉత్తీర్ణత పొందాలని అనుభవం కలిగిన అభ్యర్థులకు తగిన ప్రాదాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. వీరికి గౌరవ వేతన పద్దతిలో నియమించి 40వేల రూపాయల వేతనాన్నిఅందజేస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సెప్టెంబర్ 6న ఉదయం 10 గంటలకు సైనిక్ స్కూల్‌లో డెమో ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## చిగురుమామిడి ఎంపిపి కొత్త వినీతకు పితృవియోగం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డికి పితృవియోగం జరిగింది. ఎంపిపి తండ్రి గారైన ఇట్యాల మాధవరెడ్డి గత కొద్ది నెలల నుండి అనారోగ్య సమస్యలతో సతమతం అవుతూ, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రోజున వేకువ జామున చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృదు స్వభావులు, అందరితో కలివిడిగా ఉండే మాధవరెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులకు దండన లేని ఉత్తమ విద్యను అందించిన గురువుగా, చిగురుమామిడి మండల విద్యాధికారిగా, సేంద్రియ వ్యవసాయ రైతుగా మండల ప్రజల మదిలో చక్కటి ముద్ర వేసుకున్నారు. వీరి మరణంతో గ్రామంలో తీవ్ర విశాద ఛాయలు అలుముకున్నాయి. మరణ వార్త విన్న పూర్వ విద్యార్థులు పార్థీవ దేహం వద్దకు చేరి విలపించిన దృశ్యాలు పలువురిని కంటతడి పెట్టించాయి. తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, విశ్రాంత ఉపాధ్యాయ సంఘాలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్థులు ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలుపుతున్నారు. బుధవారం రోజున అంత్యక్రియలు జరగనున్నట్లు సమాచారం.

## మండల స్థాయి ఎస్జీఎఫ్ పోటీలు ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త :

క్రీడాకారులు గెలుపు ఓటములను తీరికగా తీసుకొని ఆటల్లో రాణించాలని ఎంపిపి స్రవంతి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రేణుక సర్పంచి సింధుజలో అన్నారు. ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ ధూళికట్ట జెడ్పిహెచ్ఎస్ సుల్తాన్‌పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీనియర్ జూనియర్ విభాగాల పోటీలను ప్రారంభించారు. 29 నుండి 30 వరకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు




జీవన్‌రెడ్డి,సుదర్శన్,పీఈటీలు హరికృష్ణ,శ్రీనివాస్,శ్రీకాంతులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టె విధంగా పోస్టు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు

**- సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్ల అభిలాష్**

గంగాధర ప్రభాతవార్త:



సామాజిక మాధ్యమాలలో ఇతరుల మనోభా వాలను రెచ్చగొట్టె విధంగా పోస్టులు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబ డునని గంగాధర ఎస్సై పుల్ల అభిలాష్ తెలిపారు. ప్రజలు ఎవరూ కూడా సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మకూడదని, సామాజిక మా ధ్యమాల్లో వచ్చే మెసెజ్‌ల యొక్క నిజ నిజాలు తెలుసుకోకుండా ఇతర గ్రూప్‌లలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తి పై, గ్రూప్ అడ్మిన్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుతుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా చెట్‌పల్లి పద్మ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్ట ణానికి చెందిన బిఆర్ఎస్ నాయ కురాలు చెట్‌పల్లి పద్మను బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షురాలిగా నియ మించారు. ఈ మేర కు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారికి చెట్‌పల్లి పద్మ కృతజ్ఞతలు తెలిపారు.

## సెయింట్ మధర్‌థెరిస్సాలో రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామములోని సెయింట్ మధర్ థెరిస్సా ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు ఒక్కరికొక్కరు రాఖీలను కట్టుకుంటూ నేను నీకు రక్షా...నీవు నాకు రక్షా... అంటూ అన్నచెల్లెల అప్యాయాతను వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ మన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలనివిద్యార్థి దశలో వీటిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మాజీ కోశాధికారి కుర్మచలం రత్నాకర్, పాఠశాల ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## చార్జిషీట్ కరపత్రం విడుదల చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలో టిఆర్ఎస్ బిజెపి ప్రజా చార్జిషీట్‌కు సంబంధించిన కరపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల నుండి నమ్మించి మోసం చేసిన విధానాన్ని పోస్టు కార్డు కరపత్రాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ఠ్ట ప్రభుత్వం హామీలకు కొదవలేదని, రైతురుణమాఫీ చేస్తానని సాగుకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తానని, దళిత గిరిజనులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తానని, పోడు భూముల పట్టాలు పంచుతామని ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన విధంగా రైతుల బుద్ధి చెప్పాలన్నారు. వరుసగా పేపర్ లీక్‌తో 30 లక్షల నిరుద్యోగ యువతను దగా చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అర్బన్, రూరల్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి,



పిల్లి కనకయ్య, వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కనికరపు రాకేష్, పాత సత్యలక్ష్మి, వనపట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎర్రం ఆగయ్య, వస్తాది కృష్ణ, కూర దేవయ్య, వంగ మల్లేశం, సుంకపాక లావణ్య, రొండి రాజు, వంగ పర్శరాం, పండుగ పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలు నెరవేర్చాలి

**- వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబుగౌడ్**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులిరాంబాబుగౌడ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ మహేష్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాంబాబుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ సకాలంలో చేయకపోవడం వల్ల వడ్డీ పెరిగి రైతులకు ఇబ్బందిగా ఉన్నదని, వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని, నిరుద్యోగులకు 3016 నిరుద్యోగ భృతి అందించాలని, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు ప్రతి ఇంటికి, బీసీ బంధు, ఎస్టీ బంద్, మైనార్టీ బంద్‌తో పాటు ఇండ్లులేని నిరుపేదలకు మరియు ఇల్లు కట్టుకొని మధ్యలో ఆగిపోయిన వారికి సైతం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి



మళ్లించకుండా ఎస్సీలకే ఖర్చు పెట్టాలని, ఎస్సీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని తదితర హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు రామస్వామిగౌడ్, మైనార్టీ నాయకులు వలీ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే..

- బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్




**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** దళితులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్ అన్నారు. వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. దళితులకు ఇచ్చిన హామీలు, దళితబంధు, మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంటి మహేష్, రేగుల సంతోష్‌బాబు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ముఖ్యంగా దళితులకు అన్యాయం చేసి దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, అన్నారం శ్రీనివాస్, పిన్నింటి హన్మాండ్లు, రేగుల రాజ్ కుమార్, బిళ్ళ కృష్ణ, వివేక్‌రెడ్డి, ఏదుల అశోక్, గుడిసె మనోజ్, పరమేష్, సగ్గు రాహుల్, నరసయ్య, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, శ్రీసరస్వతి పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ మేరకు గిడుగు వెంకట రామమూర్తి జన్మ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం జరిపారు. తెలుగు భాష యొక్క గొప్పతనం, అటోత్తరము, యాసలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం గోదావరిఖనిలో ఉన్నటువంటి మదర్ థెరిస్సా ఆశ్రమం విద్యార్థులకు ఖర్చుల నిమిత్తం డ్రెస్సులు, పుస్తకాలకు ఖర్చుల నిమిత్తం శుభోదయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 25410 రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ యాదవ్, పిటి వెంకటేష్, పద్మ, సుజాత, సుమలత, కవిత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొగి పురుగులపై రైతులకు అవగాహన

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల, రాజన్న సిరిసిల్ల దత్తత గ్రామం అయిన రాళ్ళపేటలో రైతులకు వరిపొలాల్లో వచ్చే మోగి పురుగు ఉధృతిని తగ్గించడానికి లింగాకర్షక బుట్టలను వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ సతీష్, డాక్టర్ సంపత్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.సతీశ్, డా.సంపత్‌లు మొగి పురుగు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం రైతులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వయ్యారి భామ కలుపు మొక్క నష్టాలు నివారణ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు సోమ శ్రీనివాస్, సోమ కరుణాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్ ముందు నిరసన తెలిపిన ఆశావర్కర్లు...

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్ వద్ద ఆశావర్కర్లు నిరసన తెలిపి ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించేందుకు తరలివచ్చారు. ఎమ్మెల్యే లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను నెరవేర్చాలని, రెండు మూడు నెలల్లో 18 వేలు వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కరోనా సమయంలో కూడా ప్రాణాలు ఫణంగా పెట్టి సేవలందించామని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రాణాలు కోల్పోయిన ఆశావర్కర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ సభ్యుడు గురజాల శ్రీధర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిర్‌లో జాతీయ క్రీడా దినోత్సవం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరూ కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, లాంగ్‌జంప్, చెస్, క్యారమ్స్, స్కిప్పింగ్, చెంచా పరుగు, కుర్చీ పరుగు రకరకాల ఆటలతో ఎంతో ఉత్సాహంగా రోజంతా గడిపారు. క్రీడా పోటీల్లో విజేతలకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు మాట్లాడుతూ సరస్వతీ విద్యాపీఠం యొక్క ప్రణాళికలో విద్యార్థి ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ అనేది ముఖ్య భాగమని అందులో విద్యార్థుల శారీరక వికాసం కోసం ఆటలు అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. అందుకే ప్రతిరోజు పాఠశాలలో ఆటలు ఆడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శులు గర్భకుర్తి వెంకటేశ్వర్లు, మోటూరి మధు, పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన సురేంద్రబాబు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ నూతన సబ్‌రిజిస్ట్రార్‌గా మంగళవారం సురేంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఇంతియాజుద్దీన్ బదిలీపై హుస్నాబాద్ వెళ్లగా, సురేంద్రబాబును వేములవాడ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమిస్తూ స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ ఉత్తర్వులు జారీ చేయగా సురేంద్ర బాబు బాధ్యతలు చేపట్టారు.



# మంథని డివిజన్‌లో అభివృద్ధి పనులకు రూ.2.61కోట్లు మంజూరు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాలకు సిడిపి నిధుల ద్వార వివిద అభివృద్ధి పనులకు గాను రూ.2.61కోట్లు మంజూరైనట్లు మంగళవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. దీనిలో 5 మండలాల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా గంగాపురి, శ్రీరాంనగర్, సూరయ్యపల్లి, పుట్టపాక, ఎక్లాస్‌పూర్, న్యూరచ్చపల్లి, లక్కేపూర్, బిట్టుపల్లి, గోపాల్‌పూర్, చిల్లపల్లి, నాగెపల్లి, గుంజపడుగు, ముస్యాల,సుందిళ్ల, ఆదివారంపేట, అడవిశ్రీరాంపూర్, దర్యాపూర్ మాడల్‌స్కూల్, ఖమ్మంపల్లి, కమాన్‌పూర్, గుండారంలో కలిపి 20 బస్‌షెల్టర్లకు రూ.62లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మంథనిపట్టణంలోని హనుమాన్ నగర్(ఎరుకలగూడెం)లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమ్యూనిటీ హాల్ కోసం రూ. 5లక్షలు, శ్రీపాదకాలనీలోని గౌతమేశ్వర గోశాల వద్ద రూ.2లక్షలతో కమ్యూనిటీహాల్ (ఐరన్‌షెడ్) పట్టణంలోని మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5లక్షలు, పద్మశాలిసంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ. 5లక్షలు, నాయిబ్రాహ్మణ సంఘం ఐరన్‌షెడ్ నిర్మాణానికి రూ. 3లక్షలు, విశ్వబ్రాహ్మణసంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5లక్షలు, ముత్యాలమ్మవాడలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 4లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎల్లమ్మదేవాలయం వద్ద కమ్యూనిటీహాల్ కోసం రూ.3లక్షలు, గుంజపడుగులోని సంతోషిమాత యూత్ అసోషియేషన్‌వద్ద కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ. 5లక్షలు, లక్కేపూర్‌లోని జామామసీదువద్ద కమ్యూనిటీ హాల్‌కు రూ. 2లక్షలు, మైదుపల్లిలోని పోచమ్మదేవాలయం వద్ద కమ్యూనిటీహాల్‌కోసం రూ.4లక్షలు, గుమ్మునూర్ అంబేద్కర్ సంఘం కమ్యూనిటీహాల్ కోసం రూ.4లక్షలు, మైదంబండ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం రూ.4లక్షలు, రొంపికుంటలోని దుర్గమ్మతల్లి దేవాలయం వద్ద కమ్యూనిటీహాల్ కోసం రూ.3లక్షలు, శాలపల్లిలో పద్మశాలిసంఘం కమ్యూనిటీహాల్ కోసం రూ. 4లక్షలు, ఇదే గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద కమ్యూనిటీహాల్ కోసం రూ, 4లక్షలు, జూలపల్లిలో బీరన్న దేవాలయం వద్ద కమ్యూనిటీ హాల్ కోసం రూ.2లక్షలు, పాలకుర్తిజిడి నగర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం రూ.4లక్షలు, కన్నాల జామా మసీదు కమ్యూనిటీహాల్ కోసం రూ. 4లక్షలు, సెంటనరికాలనీలోని కన్యకాపరమేశ్వరి కమ్యూనిటీహాల్ కోసం రూ.4.50లక్షలు మొత్తం రూ.59.50లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మంథని పట్టణంలోని పోచమ్మవాడలోని పెద్దయ్య చిన్నయ్యదేవాలయం వద్ద బోర్, న్యూరచ్చపల్లిలో మినరల్ వాటర్ ప్లాంటు, ఎరుకలగూడెంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అదేవిధంగా పట్టణంలో మరో రెండు చోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంతో పాటు అడవిశ్రీరాంపూర్, ఓడేడ్, ముత్తారం, పోతారం, పారుపల్లి, మచ్చుపేట, బగుళ్లదేవాలయం, శుక్రవారంపేటలో ఐమాస్ సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుండి చీఫ్ ప్లానింగ్ అధికారి వర్బు మంజూరి ఉత్తర్వులు జారీ చేశారు.



# ప్రజాచైతన్యం కోసం గద్దర్ చూపిన మార్గంలో పోరాటం చేయాలి

మంథని - ప్రభాతవార్త

ప్రజాచైతన్యం కోసం గద్దర్ చూపిన పోరాట మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ప్రజాచైతన్యం కోసం కళాకారులు ఆలపించే పాటల్లో ఓటు విలువను చూపించాల్సిన అవసరం ఉందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డివిజన్ కళాకారుల ఆధ్వర్యంలో ప్రజాయుద్దనౌక గద్దర్ సంతాపసభ నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బానిసత్వం నుండి విముక్తి కోసంతుపాకులు పట్టి అడవులకు పోయారని అడవుల్లో ఉంటూ ప్రజల్లో చైతన్యం తీసుకరావటానికి పోరాటం చేశారని జననాట్యమండలి ద్వార ప్రజల్లో చైతన్యం తీసుకరావటానికి ఎంతో కృషిచేశాడన్నారు. తరువాత గోసి గొంగలి వదిలి అంబేద్కర్ చూపిన బాటలోకి వచ్చి సూటుబూటు వేశాడన్నారు. సాయం చేసేవారిని నాయకుడిగా ప్రజలు ఎంచుకోవాలన్నారు.



గద్దర్ చేపట్టిన అనేక కార్యక్రమాల్లో తాను పాల్గొన్నానని ఆయన ఆలోచన విధానాలు ఎంతోగొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నిర్వాహకులు ఏట రవితో పాటు కళాకారులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపైన రైతులకు అవగాహన కల్పిస్తాం

## - జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త

జిల్లాలోని రైతాంగానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులపైన అవగాహన కల్పించటానికి వ్యవసాయశాఖ పక్షన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామంలో రైతు ముస్కుల సురేందర్‌రెడ్డి డ్రోన్ ద్వార వ్యవసాయ పంటపొలాల్లో ఎరువుల మందులను పిచకారి చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ విధానాన్ని తొలుత జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యవేక్షించిన విషయం తెలిసిందే. కాగా జిల్లా కలెక్టర ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి కన్నాల గ్రామాన్ని సందర్శించి డ్రోన్ పద్దతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ డ్రోన్ ద్వార పురుగుల మందును పిచ్‌కార్ చేసేవిధానం బాగుందని దీనిపైన జిల్లాలోని రైతాంగానికి అవగాహన కల్పించటానికి వ్యవసాయశాఖ పక్షాన చర్యలు



తీసుకుంటామని ఈ పద్ధతిని ఉపయోగించటం మూలంగా తక్కువ సమయంలో ఎక్కువ పంటలో పిచ్‌కార్ చేయవచ్చునన్నారు. డ్రోన్ ఉపయోగించి పురుగుల మందు పిచ్‌కార్ చేసిన రైతు కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ డ్రోన్ ద్వార రైతులు పురుగుల మందులను పిచ్‌కార్ చేసేవిధానాన్ని పాటిస్తె తక్కువ సమయంలో పూర్తి అవుతుందని అదేవిదంగా ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. కాగా ప్రభుత్వం ఈ డ్రోన్‌ను రైతులకు సబ్సిడీపైన అందించాలని ఆయన కోరారు. ఏవో శ్రీకాంత్, ఏఈవో స్రవంతితో పాటు రైతులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాం నిర్మాణాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

చెక్‌డ్యాం నిర్మాణాల పేరిట ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం చేస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ఆరోపించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో రూ. నాల్గు కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాంలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్‌డ్యాం నీటిని నిలువ చేసేదిగా ఉండాలి కాని , అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ తప్పిదం మూలంగా నిర్మించిన కరకట్ట పూర్తిగా ధ్వంసమై నీరు పక్క నుండి వెళ్తుందన్నారు. నిర్మాణంలోని నాణ్యత లోపంతో పక్కనున్న పంట పొలాలు కోతకు గురవుతున్నాయని తద్వారా రైతులు నష్టపోవల్సి వస్తుందన్నారు. మంత్రి అనుచరులు కేవలం డబ్బులు సంపాదించుకోవడానికే ఏర్పాటు చేసిన స్కీంలా చెక్‌డ్యాంల పరిస్థితి ఉందని ఎద్దెవచేశారు. అగ్రిమెంట్ పూర్తయి మళ్లీ ఎస్టీమేషన్ కాస్ట్ పెంచడం మూలంగా ప్రజాధనం దుర్వినియోగం కాదాని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే



కాంట్రాక్టర్లకు దోచిపెట్టె విధంగా కాకుండా, ప్రజలకు పనికి వచ్చే విధంగా ఉండాలన్నారు. చెక్‌డ్యాం నిర్యాణ లోపాలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




## సైబర్ మోసాలు ఉమెన్ సేఫ్టీపై అవగాహన

మంథని - ప్రభాతవార్త



సైబర్ మోసాలు ఉమెన్‌సేఫ్టీపైన స్థానిక మైనార్టీ గిరిజన కళాశాల విద్యార్థినీలకు మంగళవారం మంథని ఎస్సై రాణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మహిళల భద్రత - పోలీసుల బాధ్యత అనే అంశంపైన అవగాహన కల్పించారు. విద్యార్థినిలు ఆన్‌లైన్ ఫోన్‌లు ఎక్కువగా ఉపయోగిస్తుంటారని సైబర్ మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువా ఉంటాయని దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. మహిళలు విద్యార్థిని ల కోసం షీటీం లు ఉన్నాయని ఏవిధమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నను షీటీంకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మంథని - ప్రభాతవార్త

బిఆర్‌ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తను తాను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మంథని ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ సమ్మయ్య కుమారుడు రాకేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్యఖర్చుల నిమిత్తం చల్లా నారాయణరెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాకేష్‌కు వైద్యం చేస్తున్న డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు.

# దళిత గోస బిజెపి పార్టీ భరోసా దీక్ష

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం మంథని పట్టణంలో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాల మేరకు దళిత గోస బిజెపిపార్టీ దీక్ష ఒక రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏరాపైటెన తరువాత దళితున్నే ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన కెసిఆర్ మోసం చేశాడని, అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇవ్వకుండా దళితులను బిఆర్‌ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు. దళితబంధు మంథని నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపి,, జడ్పీటీసీలు పంచుకున్నారని ఆయన అన్నారు. మంథనిలో బిజెపి పార్టీ జెండా ఎగురవేసిన రోజునే దళితులు ఆనందంగా ఉంటారని ఆయన అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు రాజేందర్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, ఇంఛార్జీ మధూకర్,, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, మహిళామోర్చ అధ్యక్షురాలు మౌనికతో పాటు దళిత నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను అభివృద్ధి చేయడమే సీబీసీఎస్ లక్ష్యం



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ ప్రవేశపెట్టిన సీబీసీఎస్ విధానంతో విద్యార్థుల సృజనాత్మకతను, కమ్యూనికేషన్స్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేలా ఉందని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన సీబీసీఎస్‌పై డిగ్రీ ఫస్టియర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నాస్కాబ్ ఛైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీబీసీఎస్ విధానంతో డిగ్రీ పూర్తయిన తదుపరి ప్రతీ విద్యార్థి ఒక గ్లోబల్ సిటీజన్‌గా మారే అవకాశముందని అన్నారు. అన్ని వసతులతో మండల కేంద్రంలో కేజీ టు పీజీ కళాశాలను ఏర్పాటు కావడం ప్రాంత విద్యార్థుల అదృష్టమన్నారు. ప్రన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ డిగ్రీ విద్యా వ్యవస్థలో యూజిసి 2015 సంవత్సరం నుండి సీబీసీఎస్ (ఛాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టం) ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2015కు పూర్వం సంబంధిత అధ్యాపకుడి నుండి విద్యార్థి నేరుగా విద్యను నేర్చుకునేవాడని సీబీసీఎస్ విధానంలో విద్యార్థి తన యొక్క గ్రూపులో ( బీఏ, బీకాం, బీఎస్సీ, లైఫ్ సైన్సెస్ మరియు బిఎస్సీ ఫిజికల్ సైన్సెస్) సబ్జెక్ట్స్‌ని జనరల్ ఎలైడ్ ఎలక్టీవ్ పేపర్స్‌గా సెలెక్టు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. విద్యార్థులకు సెమినార్స్, ప్రాజెక్టు వర్క్స్, ఫీల్డ్ ట్రిప్స్ మరియు జాబ్ మేళా వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తానే స్వయంగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంచుకుని ఉపాధి అవకాశాలపై అవగాహన చేసుకునే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు కృష్ణమూర్తి, ధర్మపురి, అంజనేయులు, శ్రావణ్ కుమార్, బిక్షమయ్య, ఆది విష్ణు, శ్రీనివాస్, మనోహార్, కృష్ణప్రసాద్, విజయ్, ఉమారాణి, శైలజ, శిరీషలతో పాలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



*మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*

దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని ముంజంపల్లి గ్రామ ఓఫంక్షన్ హాల్‌లో మండలంలోని దివ్యాంగులకు మంజూరైన ప్రోసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు దివ్యాంగుల సంక్షేమం కోసం ఈనాడు పట్టించుకున్న పాపాన లేరని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు రూ.4016రూపాయలను నేటినెండి అందించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధాప్యంలో ముసలి తల్లిదండ్రులకు ఆసరా పెన్షన్, దివ్యాంగులకు పింఛన్ అందిస్తూ వారికి పెద్ద కొడుకులా కేసీఆర్ అండగా ఉంటున్నారని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో 60వేల వివిధ పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉధ్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దివ్యాంగులు అండగా నిలిచారని గుర్తుచేశారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. దళిత బిసిబంధు, గృహలక్ష్మి పథకాన్ని దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యం అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఆదరించి అండగా నిలవాలని కోరారు. అనంతరం మండలంలోని దివ్యాంగులకు మంజూరైన ప్రెసిడెంట్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రసమయి హైట్రిక్ గెలుపే లక్ష్యం

*బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు*



మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 29 : రాష్ట్ర సాంస్కృతిక సారధి, ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను వరుసగా మూడవసారి(హైట్రిక్)గా గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా ఛైర్మన్ జివి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూర్ మండల ఉపసర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పార్టీ ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ జివి.రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. మరో మూడు మాసంలో ఎన్నికలు జరగనున్నాయని బిఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో హైట్రిక్‌గా గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు రామంచ గోపాల్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ నల్ల గోవిందరెడ్డి, సర్పంచ్‌లు రోడ్డ పృథ్వీరాజ్, నల్ల వంశీధర్‌రెడ్డి, కొత్తూరి జగన్‌గౌడ్, సాధవేణి సాయిరాజ్, ఎంపీటీసీ ఎరవేణి రామాంజనేయులు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అడప శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, వాల ప్రదీప్‌రావు, పడాల సతీష్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పారునంది కిషన్, నెల్లి మురళి నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఆలయ కార్యవర్గం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్‌రావు,ఎంపిటిసి మల్లారెడ్డి,ఆలయ చైర్మన్ వెంకట్‌రావు,ప్రధాన కార్యదర్శి జలగం సాగర్‌రావు,ఉప అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,ఆనంద్‌రావు,గ్రామ నాయకులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# ధర్మారంలో రెండో విడుత గొర్రెల పంపిణీ

*జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో పశువైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం తలపెట్టినటువంటి రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 6 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు.కర్నూల్ జిల్లా నుంచి వచ్చినటువంటి గొర్రెలను లబ్దిదారులు ఒక యూనిట్‌కు 20 ఆడ గొర్లు,ఒకటి మగ గొర్రె ఆరుగురు లబ్దిదారులకు అందజేశారు.ఒక యూనిట్ ధర విలువ రూ.1.75 లక్షలు లబ్దిదారు వాటా ధనం కింద 25 శాతం రూపాయలు,43.750 వేల రూపాయల డిడి రూపకంగా చెల్లించారు.ఈ కార్యక్రమంలో గొల్ల యాదవ లబ్దిదారులు కల్లెడ ఇంచార్జీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జర్ డాక్టర్ హిమజ లక్ష్మిపూర్ సబ్ సెంటర్ వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్,గ్రామ సర్పంచ్ బుర్ర సత్యనారాయణగౌడ్,ఎంపిటిసి గిద్దె లక్ష్మి,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆగస్టు-2023 మాసం సర్వసభ్య సమావేశం మంగళవారం జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘం అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వాటర్ సప్లై లైన్‌మెన్ భీమరాజం వాహన ప్రమాదంలో మరణించగా వారి ఆత్మ శాంతికి సభ్యులు,అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో శ్రీలోకమాత పోచమ్మతల్లి 61వ వార్షికోత్సవం సందర్భంగా తేది 11 సెప్టెంబర్ 2023 నుండి 14 వరకు జరుపుకొనుటకు,ఇట్టి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టెంట్లు,లైటింగ్,వాటర్,గ్రీన్ మ్యాట్,ఇతర సదుపాయాలు కల్పించుటకు రూ.2 లక్షలు,రాబోవు బతుకమ్మ,దసరా పండుగల సందర్భంగా జంబిగద్దెకు,జంబిగద్దె హనుమాన్ గుడికి కలర్ వేయుట,బారీ కేడింగ్ ,మైక్ సెట్,డే లైట్లు,సిరీస్ బల్బులు,మహా బతుకమ్మను ఏర్పాటు చేయుట,బతుకమ్మ మహా బతుకమ్మను ఏర్పాటు చేయుట,ఇతర ఏర్పాట్లుకు రూ.24 లక్షలు,రాబోవు వినాయక పండుగ నిమజ్జనం సందర్భంగా పట్టణంలో వివిధ రోడ్లలో ఏర్పడిన గుంతలు,క్వారీ డస్ట్ మొర్రంతో పూడ్చుట,నిమజ్జనం సందర్భంగా ప్రధాన రోడ్లలో సిసి ప్యాచులు వేయుట,జెనరేటర్ ఏర్పాటు,త్రాగునీరు,క్రేన్స్,భారీ కేడ్స్ నాటు తెప్పలు సమకూర్చుట ఇతర ఏర్పాటు చేయుటకు రూ.36.50 లక్షలు దసరా-బాబా పుణ్యతిథి సందర్భంగా షిరిడి ఆలయంలో టెంట్లు ,లైటింగ్, వాటర్,గ్రీన్‌మ్యాట్,ఇతర సదుపాయాలు కల్పించుటకు రూ.1.50 లక్షలు,కొత్తబస్టాండ్ వద్ద గల వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం యందు 17 సెప్టెంబర్ 2023న విశ్వకర్మ జయంతి ఘనంగా ఏర్పాటు చేయుటకు రూ.1 లక్షలు,పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.22 లక్షలు కేటాయించడం జరిగింది.ఇట్టి సమావేశంలో (20) అజెండా అంశములు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.పలువురు సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలనువెంటనే పరిష్కరించాలని సంబందిత అదికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం రక్షబంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ సమావేశంలో కౌన్సిల్‌సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమీషనర్ పి.అనిల్‌బాబు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,టిపిఓ శ్రీనివాస్,టిపిఎస్ జి.తేజస్విని,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్‌తేజ,అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్ జి.మహేశ్వర్‌రెడ్డి,జెఎటికె గణేష్,మున్సిపల్ అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో అర్హులైన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదై ఉండాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని జూనియర్ కళాశాలలు, వృత్తి నైపుణ్య కళాశాలలో అర్హులైన ప్రతి విద్యార్థి ఓటరుగా గుర్తించబడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, స్వీప్ నోడల్ అధికారులు, ఏఈఆర్ఓలు, బిఎల్ఓలతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని జూనియర్ కళాశాల, వృత్తి నైపుణ్య కళాశాలలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారందరూ ఓటు హక్కును కలిగి ఉండేలా చూడాలని, అదేవిధంగా చునాన్‌పాటవాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు వెల్లని విద్యార్థులను గుర్తించి వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. జాబితాలో పేరు, చిరునామాలో మార్పులు, డబల్ ఎంట్రీ, ఎటరు ఫోటో సరిగా ఉండేఏలా చూడాలన్నారు. చనిపోయిన





ఓటరు మరణధృవీకరణ లేదా కుటుంబ సభ్యుల ద్వారా ధృవీకరించుకున్న తరువాతే జాబితా నుండి వారి వివరాలు తొలగించాలన్నారు. నూతన ఓటర్లుగా నమోదు చేసే క్రమంలో ఆధార్, బర్త్ సర్టిఫికేట్‌ల ఆధారంగా నమోదు చేయాలని సూచించారు. ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ట్రాన్స్ జెండర్లను థర్డ్ జెండర్లుగా నమోదు చేయాలని, ప్రతి బుధవారం ఓటరు అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఓటరు జాబితాలోని వివరాల నిర్ధారణ, వ్యాసరచన, పెయింటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, సైకిల్ ర్యాలి మొదలగు కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఓటు అవగాహన కార్యక్రమంపై లఘుచిత్రం రూపొందించిన యూ ట్యూబర్ సదానందంను జిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు కె.మహేశ్వర్ రాజు, మెప్మా పీడి రవీందర్, తహసిల్దార్‌లు, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ డాక్యుమెంటేషన్ ఆప్‌డేట్ వంద శాతం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఆధార్ ఎన్రోల్మెంట్, డాక్యుమెంటేషన్ వంద శాతం ఆప్ డేట్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ మూడవ త్రైమాసిక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆధార్ ఎన్రోల్మెంట్, డాక్యుమెంట్ అప్డేట్ గురించి మండల వారీగా అలాగే ఎన్రోల్మెంట్ ఏజెన్సీ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధార్ ఎన్రోల్మెంట్, డాక్యుమెంటేషన్ అప్డేట్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. మండలాల్లో త్వరగా ఆధార్ ఎన్రోల్మెంట్, డాక్యుమెంట్ అప్డేట్ జరిగే విధంగా ఏ ఎన్రోల్మెంట్ ఏజెన్సీ ద్వారా అయిననూ త్వరగా సేవలు పునరుద్ధరించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆధార్‌కి సంబంధించిన ఏవైనా పొరపాట్లు జరిగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు అందజేశారు. పాఠశాలల్లో ఆధార్ ఎన్రోల్మెంట్ తప్పనిసరిగా డాక్యుమెంటేషన్ అప్డేట్ జరిగేలా



చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారిని అలాగే బ్యాంక్ ఆధార్ లేని మండలాల్లో సేవలు అందించాలని జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఉదయ్, అసిస్టెంట్ మేనేజర్ సత్యకళ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక శారీరక ఆర్యోగానికి క్రీడలు ఉపయోగపడుతాయి

**- ఓటమి గెలుపునకు నాంది - పట్టుదలతో కృషి చేస్తే మళ్లీ విజయావకాశాలు**

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మానసిక శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ పేర్కొన్నారు.మంగళవారం జగిత్యాలలో స్వామి వివేకానంద మినీ స్టేడియం జిల్లా మహిళా పిల్లల వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి విభాగం మహిళా సాధికారిత బృందం వారు నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం ముగింపు సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీలు వేడుకలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం సృష్టికర్త హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్‌గారి జన్మదిన పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు.పిల్లలు,ఆటల పోటీల్లో మెరుగ్గా పాల్గొంటే వారి యొక్క మానసిక శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని క్రీడలు చాలా అవసరం అని చెప్పారు.కె.రవి కుమార్,డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆగస్టు 28 నుండి క్రీడా అవగాహన సదస్సు నిద్ర నిర్వహించడం జరిగిందని 29వ రోజున పథకం కింద ఈ రోజున క్రీడా దినోత్సవం ముగింపు కార్యక్రమం జరిగిందని అన్నారు.దీనిలో 21 గ్రాముల నుండి కాబట్టి 16 టీములు కెఎచ్ఓ కెఎచ్‌వో 14 టీములు.వాలీబాల్ 8 టీములుగా విభజించి ఆటల పోటీలు నిర్వహించగా తాటిపెల్లి సోషల్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలు మూడు విభాగాలలో



గెలుపొందారు.ఆటల పోటీల అనంతరం గెలిచిన వారికి,రెండో బహుమతి పొందిన వారికి జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్,కుందారపు లక్ష్మినారాయణ,ఈడిఎస్‌సి కార్పొరేషన్ స్వీప్ నోడల్ ఆఫీసర్, కె.రవికుమార్ ,విశ్వప్రసాద్,పెటా జిల్లా అధ్యక్షులు లక్ష్మిరాంనాయక్, ఎస్‌జిఎఫ్ ప్రెసిడెంట్,జగిత్యాల జిల్లా సిడిపివోలు సూపర్వైజర్ పవిత్ర, బహుమతులు ప్రధానంచేయడం జరిగింది.తర్వాత బాలికలతో వచ్చిన పిఈటీ, పిడిలకి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, నరేష్, హేమశ్రీ,గౌతమి,చైల్డ్ లైన్ బృందం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**చందుర్తి, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని టిఆర్‌టిఎఫ్ ప్రతినిధులు నందికొండ విద్యా సాగర్, బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్‌లు ఉన్నారు. మంగళవారం చందుర్తి మండలంలో పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి, పూర్తి చేయాలని అన్నారు. పిఆర్‌సి కమిటీ వేసి వెంటనే ఐఆర్ ప్రకటించాలని, భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించచాలని అన్నారు. 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలు పరిచి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు. పండిత పీఈటిల సమస్యను ప్రభుత్వం జోక్యం చేసుకొని త్వరగా పరిష్కరించాలని అన్నారు. కేజీబివి, సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ బాధ్యులు పోతుగంటి రమేష్, లక్కే లక్ష్మి రాజం, మహేష్, లక్ష్మినారాయణ తదితరులున్నారు.



## ఎన్టీపీసీకి బొగ్గు రవాణాపై వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఇడి కోల్ మూవ్‌మెంట్ అల్విన్ సింగరేణి ఆర్జీ 2, ఆర్జీ 3 ఏరియా, ఎన్టీపీసీ అధికారులతో బొగ్గు రవాణాపై మంగళవారం సమీక్ష సమావేశాని ్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిహెచ్‌పి ఇన్‌ఛార్జి సదానందం, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్ తదితరులున్నారు.

## అక్రమంగా చెట్లను నరికితే శిక్షలు తప్పవు



**రుద్రంగి, ప్రభాత వార్త:** రుద్రంగి మండల శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలప దుంగలు బుగ్గరాజరాజేశ్వర ఆలయం సమీపంలో గుర్తు తెలియని దుండగులు అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలప దుంగలను పోలీస్ లు, ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా మంగళవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 17వేల విలువ గల 31 టేకు కలప దుంగలను స్వాధీనం చేసుకొని అటవీ క్షేత్ర కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశామని అన్నారు. ఎవరైన అక్రమంగా అటవీ ప్రాంత చెట్లు నరికిన, అక్రమ కలప తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్, రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్, ఎస్ఐ రాజేష్, బీట్ ఆఫీసర్ బాలకృష్ణలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస చేరికలతో బిఆర్ఎస్‌కు గట్టి పునాది

**పాలకుర్తి, ప్రభాతవార్త:** పాలకుర్తి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి పునాదులు పడుతున్నాయి. గత ఐదు సంవత్సరాల నుంచి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉంది. పలువురు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారిలో ఉన్నారు. అలాంటి ఈ దశలో మరో సారి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పరిస్థితి మరింత మెరుగు పడుతుంది. వారం రోజుల నుంచి వరుస చేరికలు జరుగుతండటంతో పార్టీకి మరింత బలం చేకూరుతుంది. మండల పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ సమన్వయంతో గట్టి పునాది పడుతుంది. గత కొద్ది రోజుల క్రితం కుక్కలగుడూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ పత్తిపాక శంకరయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అదే దారిలో రెండు రోజుల క్రితం కుక్కగుడూర్‌కు చెందిన మాజీ సర్పంచ్, ఎంపిటిసి భర్త శ్రీపతి శంకరయ్య కూడా ఎమ్మెల్యే ్య చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ తీర్థం తీసుకున్నారు. అలాగే ఈసాలతక్కళ్లపల్లికి చెందిన బిఎస్‌పికి చెందిన గాలిపల్లి దుర్గయ్య, కేశోరాంకు చెందిన కండె స్వామి, తిరుపతి, ఎం.ప్రభాకర్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మంగళవారం బసంతనగర్‌కు చెందిన 120 మంది మైనారిటీలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండల కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, బసంతనగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు తంగెడ అనిల్ రావు నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ చేరికల వల్ల బిఆర్ఎస్‌కు గట్టి పునాదులు పడుతున్నాయి. రానున్న మరికొద్ది రోజుల్లో మరికొంత మంది బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ తెలిపారు. బిఆర్ఎస్ రోజు రోజుకు తన స్థానాన్ని మరింత పదిల పరుచుకుంటుండగా, కాంగ్రెస్, బిజెపిలు కూడా అదే దారిలో పయనించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

